www.velthuru.com

RNI TEL TEL/ 2019 / 78609

రంగారెడ్డి

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక

సోమవారం 24 మార్చి 2025

సంపుటి :06 సంచిక : 294 , పేజీలు : 12 వెల:రూ.5/-

TELANGANA, ANDHRA PRADESH



## భద్రాద్రి శ్రీ రామ నవమి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి,

- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, అధికారులు

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 23:** భక్తుల కొంగుబంగారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి శ్రీరామనవమి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ని ఆదివారం నాడు కలిసి ఆహ్వానించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి ని కలిసిన మంత్రి కొండా సురేఖ , భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం అర్చకులు, అధికారులు

2 లో..

- తెలంగాణ జీడీపీలో ఆదిలాబాద్, ములుగు, ఆసిఫాబాద్ వెనకబడి ఉంటే... వాటా అక్కర్లేదా?
- లిక్కర్ దొంగలంతా ఒకే చోట జమై మోదీపై దక్షిణాది పేరుతో డ్రామాలాడుతున్నరు
- 6 గ్యారంటీలపై ప్రజలను మోసం చేశారు
- ఇంకా 16 లక్షల మంది రైతులకు రుణమాఫీ కానేలేదు
- రుణమాఫీ పూర్తయ్యిందని ప్రకటించం సిగ్గు చేటు
- బీఆర్ఎస్ దొంగ నోట్లను ముద్రించింది
- బీదర్ లో దొంగ నోట్ల ప్రింటింగ్ ప్రెస్ ను నడిపింది బీఆర్ఎస్ నాయకుడే
- టీచర్లరా....మీ భవిష్యత్ కోసం తపస్ లో చేరండి
- తపస్ పక్షాన ఉద్యమాలను ఉధృతం చేయండి
- మీ ఉద్యోగాలు పోతే... బీజేపీ టిక్కెట్లిచ్చి గెలిపించుకుంటాం
- కరీంనగర్ లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్...
- సంజయ్ ఆధ్వర్యంలో బీజేపీ ఎమ్మెల్సీలను ఘనంగా సన్మానించిన తపస్

# దేశ జీడీపీకి, డీలిమిటేషన్‌కు ఏం సంబంధం?




**కరీంనగర్ వెలుతురు మార్చి 23:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, ఆప్, సీపీఎం పార్టీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లిక్కర్ దొంగలంతా ఒకే చోట సమావేశమై డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. "స్టాలిన్ ప్రభుత్వం రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాం చేసింది. కేరళలోనూ లిక్కర్ స్కాం బయటపడింది. ఆప్, బీఆర్ఎస్ నేతలు ఆల్రెడీ లిక్కర్ స్కాం చేసి జైలుకు పోయింది. వీళ్లంతా కలిసి డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతూ మోదీ ప్రభుత్వంపై విషం కక్కడమే పనిగా పెట్టుకున్నారు"అని దుయ్యబట్టారు. వాళ్లంతా దేశ జీడీపీకి, పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి లింకు పెట్టడంపై మండిపడ్డారు. "నిన్న చెన్నైయ్ లో స్టాలిన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో లిక్కర్ దొంగల ముఠా ఒకే చోట సమావేశమై విచిత్రమైన తీర్మానం చేశారు. దేశ జీడీపీలో దక్షిణాది వాటా 36 శాతం ఉన్నందున పార్లమెంట్ లో కూడా దక్షిణాదికి 36 శాతందాకా వాటా ఇవ్వాలని అడుగుతున్నరు. ఇదేం విచిత్రం? దేశ జీడీపీకి పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి సంబంధమేంది? అట్లనుకుంటే తెలంగాణ జీడీపీ(Gross domestic product)లో వెనుకబడ్డ ఆసిఫాబాద్, ఆదిలాబాద్, ములుగు వంటి జిల్లాల ప్రాతినిధ్యం చాలా తక్కువ. అంత మాత్రాన అసెంబ్లీలో వాటికి ప్రాతినిధ్యం ఉండకూడదా? ఇదెక్కడికి దిక్కుమాలిన ప్రతిపాదన? దక్షిణాది పేరుతో రాజకీయాలు చేస్తూ డీలిమిటేషన్ ను అడ్డుకునే కుట్రలు చేయడమేంది?" అని ఫైర్ అయ్యారు.

ఆదివారం రోజున మధ్యాహ్నం కరీంనగర్ లోని శుభం గార్డెన్ లో తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండి సంజయ్ హాజరై ప్రసంగించారు. ఏమన్నారంటే...

టీచర్ల దమ్మేందో, తపస్ అనే ఉపాధ్యాయ సంఘం తలుచుకుంటే ఏమైతదో మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో చూపించారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులారా.... మీరంతా ఏ సంఘంవైపు చూడకండి. జాతీయవాద భావజాలం, టీచర్ల కోసం కొట్లాడే ఏకైక సంఘం తపస్. ఆ సంఘంలోనే చేరాలని కోరుతున్నా. మీకోసం కొట్లాడేది, దెబ్బలు తినేది, జైలుకు కూడా పోయేందుకు వెనుకాడని నాయకులు తపస్ మాత్రమే. అందుకే తపస్ బలపర్చిన అభ్యర్థి మల్క కొమరయ్యకు టిక్కెట్ ఇప్పించి సునాయాసంగా గెలిపించింది. తపస్ ను రాష్ట్రంలో నెంబర్ వన్ సంఘంగా మార్చి తీరుతాం. తెలంగాణ సాధనలో టీచర్ల, ఉద్యోగుల పాత్ర మరువలేం. 42 రోజుల సకల జనుల సమ్మె చేసి తెగించి కొట్లాడి రాష్ట్రం సాధించుకున్నరు. కానీ 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనతో తెలంగాణ అప్పుల పాలైంది. కేసీఆర్ కుటుంబ పాలనతో సర్వ నాశనమైంది. గతంలో కేసీఆర్ మనుషులు బీదర్ లో ఒక ప్రింటింగ్ ప్రెస్ లో దొంగ నోట్లు ముద్రించారు. ఆ ప్రింటింగ్ ప్రెస్ ను మూసివేసేందుకు మన రాష్ట్ర పోలీసులు వెళితే... ఒత్తిడి తెచ్చి అక్కడికి వెళ్లకుండా చేశారు.ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో పంచిన నోట్లన్నీ దొంగ నోట్లే.

2 లో..



2 లో..

## రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి!

- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో విశ్వవసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ

## ప్రతి గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్రలు

- టీజీ పీసీసీ అధ్యక్షుడు

2 లో..





## శ్రీరామనవమి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

- అంచనాకు మించి భక్తులు వేడుకలకు హాజరయ్యే అవకాశం
- భారీ ఏర్పాట్లు చేయండి
- వేడుకలకు సిద్ధమవుతున్న మిథిలా స్టేడియం పరిశీలన
- ప్రజా పాలనలో సర్వమతాల సముద్ధరణకు ప్రభుత్వం కట్టుబడిఉంది.
- తెలంగాణ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని చాటేలా దేవాలయాల అభివృద్ధి
- రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**భద్రాచలం వెలుతురు మార్చి 23:** దక్షిణ అయోధ్య అయిన భద్రాచలంలో సీతా రాముల కల్యాణ ఉత్సవాన్ని తెలుగు రాష్ట్రాల్లో కోట్లాది ప్రజలు భక్తి తో వీక్షిస్తారని , ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ మొదటి వారంలో జరిగే శ్రీ

2 లో..

## వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో తాగు నీటి సమస్య రావద్దు

- దామర గ్రామానికి ధర్మసాగర్ నుండి నీళ్లు అందించడానికి పైప్ లైన్ కోసం తక్షణమే 20 లక్షల రూపాయలు మంజూరు
- రాజీవ్ యువ వికాసం పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కుల వృత్తులు ఉపాధి కల్పన పై గ్రామాల్లో అవగాహన కల్పించాలి
- మండల ,జిల్లా అధికారులు సమన్వయం చేసుకొని సమస్య పరిష్కారానికి చొరవ చూపాలి
- నియోజకవర్గంలో పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక జరగాలి
- రేషన్ షాపుల్లో ఉగాది నుండి సన్న బియ్యం పంపిణీ జరగాలి
- కొత్త రేషన్ కార్డుల అర్హుల ఎంపిక ప్రాసెస్ పూర్తి చేయాలి
- హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి పై సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్




**హుస్నాబాద్ వెలుతురు మార్చి 23:** హుస్నాబాద్ నియోజకవర్గంలోని మూడు జిల్లాల్లో ఉన్న ఏడు మండలాల్లో వేసవి కాలం దృష్ట్యా తాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సిద్దిపేట, కరీంనగర్ , హనుమకొండ జిల్లాల అడిషనల్ కలెక్టర్ లు ,జిల్లా, మండల స్థాయి అధికారులు ,పంచాయతీ సెక్రటరీ లతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో తాగు నీటితో పాటు ఇతర ఏ సమస్యలు వచ్చిన అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సమస్య నా దృష్టికి తీసుకురాకుండా అధికారులు సమస్య పరిష్కారం చేయకుండా ప్రజలు ఇబ్బందులు పడితే అధికారులదే బాధ్యత అని హెచ్చరించారు.గ్రామాల్లో తాత్కాలిక బావులు ,బోర్లను తీసుకొని పైప్ లైన్ మోటార్లు బిగించి నీటి సదుపాయం కల్పించాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లోనీ ఏ ఏ గ్రామంలో ఏ సమస్యలు ఉన్నాయని మంచి నీటి సమస్యలు కాకుండా రోడ్లు ఇతర ఏ సమస్యలు ఉన్నా ఆరా తీశారు. గ్రామాల్లో ఉన్న సమస్యల పై ఇప్పటికే ఉన్న ప్రొసీడింగ్స్ ను మూడు రోజుల్లో క్లియర్ చేస్తామని తరువాత సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఎల్కతుర్తి మండలం ధామర గ్రామంలో మంచి నీటి కి ఇబ్బందులు ఉండడం ధర్మసాగర్ నుండి దామర పైప్ లైన్ వేయడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే 20 లక్షలు మంజూరు చేశారు. RWS సమస్యల పై టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్య పై పిర్యాదు చేయాలన్నారు. నవాబ్ పేట లో వాగులో ఉన్న బావి నుండి పైప్ లైన్ కోసం

2 లో..

# కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే..

- కాంగ్రెస్ పెట్టే బాధలు భరించలేక అందరూ కేసీఆర్‌ను గుర్తుచేసుకుంటున్నరు
- ఏడాదంతా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు.. బ్రహ్మాండంగా కార్యక్రమాలు
- అధికారంలో వచ్చిన తర్వాత ఒక్కొక్కన్ని ఏం చేయాలో అది చేద్దాం
- బండి సంజయ్‌కి అదొక్కటే తెలుసు.. ఇంకేం తెల్వదు
- అడుగడుగునా తెలంగాణకు అన్యాయమే..!
- పోరాటాల పురిటిగడ్డ ఈ కరీంనగర్ గడ్డ
- కరీంనగర్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




**కరీంనగర్ వెలుతురు మార్చి 23:** బీఆర్ఎస్ ఓటమిలో ప్రజల తప్పేం లేదు.. కేసీఆర్ మీద ద్వేషం నింపి జనాల మనసు మార్చారు తెలంగాణ ప్రజల బాగు కోసం బీఆర్ఎస్ మళ్లీ గెలవడం చారిత్రక అవసరం ఏప్రిల్ 27 న జరిగే వరంగల్ సభకు లక్షలాదిగా తరలివచ్చి బీఆర్ఎస్ పని అయిపోయిందని మాట్లాడుతున్న సన్నాసుల నోళ్లు మూతలు పడేలా చేయాలి కరీంనగర్‌లో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈ సందర్భంగా కేటీఆర్ కామెంట్స్ కరీంనగర్‌లో బీఆర్ఎస్ పార్టీ చాలా బలంగా ఉంది. కేసీఆర్ గారికి కరీంనగర్ సెంటిమెంట్. ఇక్కడి నుంచి ఏ కార్యక్రమం మొదలుపెట్టినా సూపర్ హిట్ అవుతుందని నమ్ముతారు. బీఆర్ఎస్ పార్టీ పెట్టిన తర్వాత మొట్టమొదటి బహిరంగ సభ సింహగర్జన మే 17 2001 నాడు ఇదే

3 లో..




# వడగళ్ల వానతో పంట నష్టం.... ఆరాతీసిన సీఎం చంద్రబాబు

- రాయలసీమ జిల్లాల్లో వడగళ్ల వానలు
- అనంతపురంలో రైతుల ఆత్మహత్యాయత్నం
- మెరుగైన వైద్యం అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశం
- పంట నష్టంపై సమీక్ష



**అనంతపురం వెలుతురు మార్చి 23:** అకాల వర్షాలు, వడగండ్ల కారణంగా పంట నష్టపోయి తీవ్ర మనస్తాపానికి గురైన ఇద్దరు అరటి రైతులు ఆత్మహత్యకు ప్రయత్నించిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించారు. అనంతపురం జిల్లా యల్లనూరు మండలం నీర్జంపల్లిలో జరిగిన ఈ సంఘటనపై ఆయన జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఇతర ఉన్నతాధికారులతో అత్యవసరంగా సమీక్ష నిర్వహించారు. సమీక్షలో భాగంగా, ఆత్మహత్యకు ప్రయత్నించిన రైతుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న

2 లో..

## రహీం ఆగాఖాన్ కు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు




(రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 23:
షియా ఇస్మాయిలీ ముస్లిం సమాజానికి 50వ వారసత్వ ఇమామ్‌గా మరియు ఆగా ఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ (AKDN) చైర్‌పర్సన్‌గా బాధ్యతను స్వీకరించిన యువరాజు రహీం ఆగా ఖాన్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. తెలంగాణలో చారిత్రక వారసత్వ సంపద పరిరక్షణ, విద్య, మరియు స్థిరమైన అభివృద్ధి కోసం AKDN చేస్తున్న కృషి ఎంతో అమూల్యమైనదని ఆయన గుర్తు చేశారు. యువరాజు రహీం ఆగా ఖాన్ నాయకత్వంలో రాష్ట్రానికి AKDN సహకారం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. మానవాళి సేవలో యువరాజు రహీం ఆగా ఖాన్ గొప్ప విజయాలు సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిలాషించారు.

## భద్రాది శ్రీ రామ నవమి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి,



ఈమేరకుఆహ్వాన పత్రికఅందించారు. సీఎం రేవంత్ రెడ్డి తో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క , మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు ఆహ్వానం అందించారు. భద్రాద్రి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో భద్రాచలం రాములవారి ఆలయ అభివృద్ధికి సంబంధించి అవసరమైన భూసేకరణ, ఇతర వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన భూసేకరణ, నిధులకు సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి ,దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ , దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, భద్రాచలం ఆలయ ఈవో రమాదేవి , ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి!



హైదరాబాద్ వెలుతురు మార్చి 23:
రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు. ఆదివారం దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ గారు ధూప దీప నైవేద్య అర్చక సంఘం తెలంగాణా రూపొందించిన విశ్వా వసు నామ సంవత్సర పంచాంగమును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అర్చకులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని దానికి భగవంతుని కృప ఉండాలని దానికి అర్చకులుగా మీ వంతు సహకారంగా క్షేమంగా సుభిక్షంగా ఉండేందుకు ప్రతినిత్యం భగవంతుని అర్చన చేయాలని సూచించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్చకులకు ప్రతినెలా వేతనాలు అందే విధంగా చూస్తున్నామని త్వరలో కూడా ధూప దీప నైవేద్య అర్చకులకు మెరుగైన వేతనం అందే విధంగా కృషి చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శైలజ రామయ్య ర్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ గారు, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, రీజనల్ కమిషనర్ రామకృష్ణారావు పాల్గొని పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ మాట్లాడుతూ నామ సంవత్సరం తెలంగాణ రాష్ట్రం సుస%శీ%పన్నం గా వెలుగొందుతుందని అన్నారు. అర్చకుల ఆశయ సాధన కొరకు రాష్ట్ర సంఘం నిర్విరామంగా శ్రమిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు అన్నవజ్జల ప్రసాద్ శర్మ తిరునగరి వెంకటాద్రి స్వామి కోశాధికారి నందనం హరికిషన్ శర్మ వర్కింగ్ ప్రెసిడెంట్ ఫణి కుమార్ శర్మ కన్వీనర్ అమరేశ్వర శర్మ విశాలాక్షి ఉపాధ్యక్షులు మహేషు, రవికుమార్ లక్ష్మీకాంతాచార్యులు అధికార ప్రతినిధులు భార్గవాచార్యులు సంతోష్ శర్మ వివిధ జిల్లాల అధ్యక్షులు రమేష్ శర్మ మునగలేటి త్రిపురారి మనోహర్ శర్మ పార్థసారథి జంగం మహేష్ జయతేర్థ చారి సుబ్రహ్మణ్య శర్మ శిరేష్ శర్మ అంజనప్ప స్వామి రాజప్ప స్వామి అడవయ్య స్వామి సిద్ధాంతి గణేష్ జ్ఞానేశ్వర్ ఇతర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివిధ జిల్లాల నుండి కార్యవర్గ సభ్యులు అర్చకులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రతి గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్రలు

వెలుతురు,రంగారెడ్డి జిల్లా, మార్చి 23:
రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ ఇచ్చిన పిలుపుమేరకు జై బాపు..జై భీమ్..జై సంవిధాన్ పేరుతో ప్రతి గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర చేపట్టాలని కోరుతూ ఆదివారం ఏర్పాటుచేసిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథి గా పాల్గొని పలు సూచనలు చేసిన టిపిసిసి అధ్యక్షులు, ఎంఎల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి సభ్యులు చల్లా వంశీచంద్రెడ్డి ,శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ,వీర్లపల్లి శంకర్ ,కసిరెడ్డి నారాయణరెడ్డి ,జిల్లా పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల, మున్సిపాలిటీ ల ముఖ్య నాయకులు పాల్గొన్నారు,

## వడగళ్ల వానతో పంట నష్టం.... ఆరాతీసిన సీఎం చంద్రబాబు

ముఖ్యమంత్రి, వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ప్రాణాపాయం తప్పిందని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. మరింత మెరుగైన చికిత్స కోసం వారిని అనంతపురం తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో అకాల వర్షాలు, వడగండ్ల కారణంగా జరిగిన పంట నష్టంపై సమగ్ర సమీక్ష జరిపారు. కడప, అనంతపురం, శ్రీ సత్యసాయి, ప్రకాశం జిల్లాల్లోని 10 మండలాల్లోని 40 గ్రామాలలో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని అధికారులు నివేదించారు. దాదాపు 1,364 మంది రైతులకు చెందిన 1,670 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని వారు వివరించారు. క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయిందని, ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, ఎవరూ ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. నష్టపోయిన రైతులకు తగిన సహాయం అందించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. రైతులు తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయాలని, ఎవరూ ఆత్మహత్యలకు పాల్పడకూడదని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

# దేశ జీడీపీకి, డీలిమిటేషన్‌కు ఏం సంబంధం?

(మొదటి పేజీ తరువాయి..)
బీఆర్ఎస్ పాలన పీడ విరగడ కావాలని ఆ పార్టీని ఓడించి కాంగ్రెస్ కు అధికారం అప్పగిస్తే ఏం ఒరిగింది? కేసీఆర్ పాలనలో తెలంగాణ అప్పుల్లో మునిగిపోయిందని చెప్పిన రేవంత్ రెడ్డి అయినప్పటికీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలను తీర్చడంతోపాటు 6 గ్యారంటీలను కూడా అమలు చేసి తీరుతామని ప్రకటించారు. కానీ ఏమైంది? 15 నెలలుగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను కాంగ్రెస్ పార్టీ దారుణంగా వంచిస్తూనే ఉన్నదు.
విద్యాశాఖకు అసలు మంత్రి కూడా లేదు. ఆయనే ఆ శాఖ మంత్రిగా ఉన్నా టీచర్లకు ఒరిగిందేమీ లేదు. కేంద్రం ప్రతి 6 నెలలకు ఒకసారి డీఏ ఇస్తోంది... నిత్యం మోదీపై విషం కక్కే కాంగ్రెస్ ప్రభుత్వం 5 డీఏలు ఎందుకు పెండింగ్ లో పెట్టారు? మరో 3 నెలలైతే జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదు. టీచర్ల, ఉద్యోగుల పెండింగ్ బిల్స్ మొత్తం రూ.8వేల కోట్లు. అట్లాగే రిటైర్డ్ మెంట్ బెన్ పిట్స్ బకాయిలు రూ.11 వేల కోట్లు. వీళ్లకు పైసలు ఇవ్వమంటే డబ్బుల్లేవని చెబుతున్న ప్రభుత్వం 18 శాతం కమీషన్ ఇస్తే మాత్రం కాంట్రాక్టర్లకు బిల్స్ క్లియర్ చేస్తోంది. ఆరోగ్య శ్రీ బకాయిలు ఇవ్వడం లేదు. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలివ్వడం లేదు. కేజీబీవీ టీచర్ల బాధలు వర్ణణాతీం. ఈ సమస్యను పరిష్కరించాలని విద్యాశాఖ అధికారి యోగితారాణాకు నేనే ఫోన్ చేసిన. ఆ సమస్య పరిష్కారం కోసం క్రుషి చేస్తా.
టీచర్లను, తపస్ నాయకులను నేను కోరేదొక్కటే... సమస్యలపై పోరాడండి. తపస్ తల్చుకుంటే విద్యాశాఖను సమూలంగా ప్రక్షాళన కావాలి. టీచర్ల సమస్యలు పరిష్కారం కావాలే. ప్రభుత్వం ఉద్యోగం నుండి తీసేస్తదనే భయం మీకు వద్దు. మిమ్ముల్ని కాపాడుకునే బాధ్యత మాది. ఎందుకంటే విద్యా శాఖను అర్బన్ నక్సల్స్ చేతిలో పెట్టి తుపాకీ రాజ్యం తేవాలని కాంగ్రెస్ భావిస్తోంది. మోదీ ప్రభుత్వం విద్యార్థులకు కలం అందించి మహానుభావులుగా తీర్చిదిద్దాలని చూస్తుంటే... కాంగ్రెస్ అందుకు భిన్నంగా పాఠ్యపుస్తకాల్లో అర్బన్ నక్సల్స్ భావజాలాన్ని జొప్పించి తుపాకీ రాజ్యం కోసం కుట్రలు చేస్తుంటే సమాజానికి ఏ సందేశం పంపినట్లు? అసలు ఏ ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి అర్బన్ నక్సల్స్ ను విద్యా కమిషన్ లో నియమించారో సమాధానం చెప్పాలి. ఈ విధానాన్ని తపస్ కచ్చితంగా వ్యతిరేకించి ఉద్యమం ప్రారంభించాలి.
ఎంతకాలం బతికామన్నది కాదు.. బతికి ఉన్నంత కాలం జీవితమంతా స్ఫూర్తిదాయకంగా ఉండేలా పోరాడాలి. హీరోలెక్క బతకాలే తప్ప జీరో కావొద్దు. 317 జీవోసహా టీచర్ల సమస్యలపై నిరంతరం పోరాడి జైలుకు పోయింది బీజేపీయే. ప్రజల కోసం కొట్లాడితే నాపై 109 కేసులు పెట్టారు. తపస్ నాయకులు కూడా టీచర్ల సమస్యలపై, ప్రజల కోసం పోరాడండి. ఉద్యోగం కోల్పోతే వాళ్లకే భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చి గెలిపించుకుంటాం. ఎందుకంటే ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమనే తేలిపోయింది.
ఎందుకంటే కాంగ్రెస్ చేసిన మోసాలపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. నిన్న అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో రుణమాఫీని పూర్తిగా అమలు చేసినట్లు ప్రకటించారు. ఇది చూసి ఇంత మోసమా? అంటూ రైతులంతా కాంగ్రెస్ ను బండబూతులు తిడుతున్నరు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 2 లక్షల రుణమాఫీ అర్హుల జాబితా 42 లక్షలు. వీరందరికీ రుణమాఫీ కావాలంటే 31 వేల కోట్ల రూపాయలు కావాలి. కానీ ఇప్పటి వరకు 25 లక్షల 35 వేల మందికి 20 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారు. మరి మిగిలిన 16 లక్షల 65 వేల మంది పరిస్థితి ఏంది? వీళ్లకు రుణమాఫీ కావాలంటే రూ.10 వేల కోట్లు కావాలి. కానీ వీళ్లకు నయాపైసా చెల్లించకుండా రుణమాఫీ పూర్తయిందని అసెంబ్లీలో ప్రభుత్వం ప్రకటించడం సిగ్గు చేటు. లక్షల మంది రైతులను నిలువునా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర్లో పడ్డాయి.
నిన్న చెన్నైయ్ లో స్టాలిన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో దొంగల ముఠా విచిత్రమైన తీర్మానం చేశారు. వాళ్లంతా లిక్కర్ స్కాం దొంగలే. స్టాలిన్ ప్రభుత్వం రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాం చేసింది. కేరళలోనూ లిక్కర్ స్కాం బయటపడింది. ఆప్, బీఆర్ఎస్ నేతలు ఆల్రెడీ లిక్కర్ స్కాం చేసి జైలుకు పోయింది. వీళ్లంతా కలిసి డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతున్నరు. దేశ జీడీపీలో దక్షిణాది వాటా 36 శాతం ఉన్నందున పార్లమెంట్ లో కూడా దక్షిణాదికి 36 శాతందాకా వాటా ఇవ్వాలని అడుగుతున్నరు. ఇదేం విచిత్రం. దేశ జీడీపీకి పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి సంబంధమేంది? అట్లనుకుంటే తెలంగాణ జీడీపీ(Gross domestic product) వెనుకబడ్డ ఆసిఫాబాద్, ఆదిలాబాద్, ములుగు వంటి జిల్లాల జీడీపీ ప్రాతినిధ్యం చాలా తక్కువ. అంత మాత్రాన అసెంబ్లీలో వాటికి ప్రాతినిధ్యం ఉండకూడదా? ఇదెక్కడికి దిక్కుమాలిన ప్రతిపాదన? దక్షిణాది పేరుతో రాజకీయాలు చేస్తూ డీలిమిటేషన్ ను అడ్డుకునే కుట్రలు చేయడమేంది?
ఒకవైపు రాష్ట్రంలో జనం అల్లాడుతున్నరు. సాగు నీరందక రైతులు 10 లక్షలకుపైగా పంట నష్టపోయిర్రు. నిన్న, మొన్న కురిసిన అకాల వర్షాలతో మళ్లీ పంట దెబ్బతిన్నది. ఆరోగ్య శ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో లక్షలాది మంది పేద రోగులు ట్రీట్ మెంట్ కు నోచుకోవడం లేదు. పెండింగ్ లో ఉన్న వేల కోట్ల రూపాయల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు చదువుకు దూరమైతున్నరు. కాలేజీలు మూతపడుతున్నయి. పెండింగ్ బిల్స్ చెల్లించకపోవడంతో వేలాది మంది మాజీ సర్పంచులు అప్పులపాలై బజారునపడ్డరు. చాలీచాలని వేతనాలతో అంగన్ వాడీలు, ఆశావర్కర్లు రోడ్లపై ధర్నా చేస్తూ ఆర్తనాదాలు చేస్తున్నరు. ఉద్యోగాలు రాక లక్షల మంది నిరుద్యోగులు అరిగోస పడుతున్నరు. పీఆర్సీ అమలుకాక, 5 డీఏలు అందక, దాచుకున్న జీపీఎఫ్ పైసలందక లక్షలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు బాధపడుతున్నరు. రిటైర్డ్ మెంట్ బకాయిలు చెల్లించక, పెన్షనర్ల సమస్యను పరిష్కరించకపోవడంతో వృద్ధాప్యంలో మాకెందుకీ గోస అంటూ పెన్షనర్లు కన్నీళ్లు కారుస్తున్నరు......
రాష్ట్రంలో ఇన్ని సమస్యలుంటే ఇవేమీ పట్టని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు చెట్టాపట్టాలేసుకుని చెన్నై పోయి డీలిమిటేషన్ పేరుతో రాజకీయాలు చేస్తారా? మోదీ ప్రభుత్వంపై విషం కక్కడం తప్ప ప్రజలుకు ఈరెండు పార్టీలు చేస్తున్నదేమిటి?. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. కర్రుకాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.

# శ్రీరామనవమి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)
రామనవమి మహోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని , ఈసారి అంచనాకు మించి భక్తులు కూడా ఎక్కువగా హాజరయ్యే అవకాశం ఉందని కావున ఎవరికీ అసౌకర్యం కలగకుండా భారీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నవమి ఏర్పాట్ల పై మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్ అండ్ బి, విద్యుత్, ఆర్ డబ్ల్యూ ఎస్, శానిటేషన్, హెల్త్, రవాణా, ఫైర్, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులను నవమికి జరుగుతున్న ఏర్పాట్లపై వివరాలను అడిగి మంత్రి తెలుసుకున్నారు అంతకు ముందు నవమి వేడుకలకు సిద్ధమవుతున్న మిథిలా స్టేడియాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని చాటేలా దేవాలయాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణ అన్ని జిల్లాలు, ఇతర రాష్ట్రాల




నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. అందుకనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శ్రీరామనవమి వేడుకలకు ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవుతారని మంత్రి తెలిపారు. మూడు రోజుల్లో మాడవీధుల విస్తరణకు అవసరమైన స్థల సమీకరణకు డబ్బులు చెల్లించి, శ్రీరామనవమి రోజున ముఖ్యమంత్రి చేతుల మీద గా మాడవీధుల విస్తరణ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమం చేపడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వేసవి అధికంగా ఉన్నందున మంచినీటి కేంద్రాలు, మజ్జిగ పంపిణీ కేంద్రాలను అధికంగా ఏర్పాటు చేయాలన్నారు. స్నానఘట్టాలను, ఆలయ పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర స్థాయి అధికారులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరుకానున్న నేపథ్యంలో పార్కింగ్ కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. వేడుకలకు హాజరయ్యే అతిథులందరికీ కావాల్సిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వీలైనన్ని ఎక్కువగా ప్రాథమిక చికిత్సా కేంద్రాలు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. కల్యాణం అనంతరం స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా దర్శన భాగ్యం కల్పించాలని తెలిపారు. ట్రాఫిక్ కు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అగ్ని ప్రమాదం జరగకుండా ముందుగానే ఫైర్ ఇంజన్లు అందుబాటులో ఉంచుకుని నవమి ఉత్సవాలను అట్టహాసంగా జరపాలని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక ఆర్డీవో దామోదర్ , వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో తాగు నీటి సమస్య రావద్దు

(మొదటి పేజీ తరువాయి..)
నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో పంచాయతీ సెక్రటరీ, మండల అధికారులు ,జిల్లా అధికారులు ,AE, DE,EE,SC లందరూ సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు అయ్యాయని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని ఆదేశించారు. ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు రావాలన్నారు. ఇళ్లు లేని పేదలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ఇందులో రాజకీయ ప్రభావం ఉండదన్నారు. త్వరలోనే లబ్దిదారుల ఎంపిక పూర్తి చేసి ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా వారికి సహకరించాలని సూచించారు. ఉగాది నుండి రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. లబ్దిదారులకు కచ్చితంగా సన్న బియ్యం పంపిణీ చేయాలని ,దొడ్డు బియ్యం కలపడం ,ఇప్పటికే ఉన్న దొడ్డు బియ్యం ఇవ్వడం లాంటివి చేయవద్దని సూచించారు.కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియకు ఎంపిక ప్రాసెస్ వేగంగా పూర్తి చేయాలని సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గం ఉన్న మూడు జిల్లాల పరిధిలో రేషన్ కార్డుల లబ్దిదారుల ఎంపికకు మీ సేవ ,ప్రజా పాలన ద్వారా గ్రామ సభల్లో వచ్చిన అప్లికేషన్ లలో అర్హుల ఎంపిక పూర్తి చేయగానే రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు.వరి ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు రైతులకు ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు సమన్వయం చేసుకొని కొనుగోలు ప్రక్రియ జరగాలి. అధిక తూకం చేస్తే చర్యలు ఉంటాయి. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద వాటర్ , లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి ప్రతిష్టాత్మకంగా తీసుకొస్తున్న రాజీవ్ యువ వికాసం గ్రామ స్థాయి వరకు వెళ్ళలిం ఎస్సీ,ఎస్టీ, బిసీ,మైనార్టీ లకు అర్హులైన వారికి కుల వృత్తులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి 50 వేల నుండి 4 లక్షల వరకు ఆర్థిక సహాయం చేయడానికి ఇప్పటికే అప్లికేషన్లు ప్రారంభం అయ్యాయి.దీనిని గ్రామాల్లో పెద్ద ఎత్తున ఉపయోగించుకునేల అవగాహన కల్పించాలనీ సూచించారు. నియోజకవర్గంలో ఉన్న ఈజిఎస్ పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రైతు రుణమాఫీ ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్ ,సన్న వడ్లకు బోనస్ అందిస్తున్నామని తెలిపారు. ఒక హుస్నాబాద్ నియోజకవర్గంలోని 250 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగిందన్నారు. సమీక్ష సమావేశంలో కరీంనగర్ , సిద్దిపేట ,హనుమకొండ, మూడు జిల్లాల అడిషనల్ కలెక్టర్లు ,మండల అధికారులు ,హుస్నాబాద్ అన్ని గ్రామాల పంచాయతీ సెక్రటరీ లు పాల్గొన్నారు.

# 10వ తరగతి పునాదిగా జీవితంలో ముందుకు సాగాలి

## మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు



వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 23
ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి పునాది వంటిదని, బలమైన పునాది నిర్మించుకుని భవిష్యత్తులో సమర్థవంతమైన దారిలో ముందుకు సాగాలని మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు అన్నారు. ఆదివారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి జిల్లాలోని మందమర్రి, మంచిర్యాల లోని ప్రీ మెట్రిక్ వెనుకబడిన తరగతుల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల రాజస్వ మండల అధికారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి పునాది వంటిదని, బలమైన పునాది నిర్మించుకొని భవిష్యత్తులో మరింత ముందుకు సాగాలని అన్నారు. వసతి గృహాలలో విద్యార్థులు 10వ తరగతి వార్షిక పరీక్షలలో ఏకాగ్రతతో ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. వసతి గృహాలలో విద్యార్థులకు సన్మార్గాన్ని సూచించేలా అధికారులు విధులు నిర్వహించాలని తెలిపారు. తనిఖీలలో సంక్షేమ అధికారులు, సంబంధిత అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బయటి వ్యక్తులు వసతి గృహాలలోకి రాకూడదని, వసతి గృహాలలో మూడు శాఖలకు చెందిన సంక్షేమ అధికారులు ఎల్లవేళలా విద్యార్థుల ప్రవర్తనను పర్యవేక్షిస్తూ వారిని క్రమశిక్షణలో ఉంచాలని, నూతన మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. విద్యను అభ్యసించేలా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని, ఆ దిశగా సంక్షేమ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన దిశగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బీరప్ప పండుగ

- మంచిర్యాల జిల్లాలో మొదలైన బీరప్ప పండుగలు







**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 23**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని తాళ్ల గురజాల కురుమ కులస్తులు బీరప్ప పండుగను ఘనంగా నిర్వహిస్తున్నారు గ్రామంలో బీరప్ప పండుగను సాంప్రదాయం గా నిర్వహిస్తున్నారు. ఈ బీరప్ప పండుగ బుధవారం పాలు నెయ్యితో మొదలై గురువారం దేవుని ప్రతిమలను గంగలో దాచి శుక్రవారం ఉదయం మొదలై సాయంత్రం వరకు బీర్ల కళాకారులతో కత్తి స్వాములతో డోలు సన్నాయిలతో బయలుదేరి సాయంత్రం లింగాలను వెలికి తీస్తారు అలాగే శనివారం ఊరు పొలిమేర రక్త చీరతో బంధిస్తారు ఆదివారము ఉదయం బీరప్ప కళ్యాణ నిర్వహించి అలాగే బుధవారం నాగవెల్లి చేసి ఏటలను బీరప్పకు బలి చేసి మరుసటి రోజు ఎట్టి మూలలు నిర్వహించి బీరప్ప పండుగను ఘనంగా నిర్వహిస్తారు. బీరప్ప పండుగ దేవ రాజయ్య కుమారులైన దేవ మల్లయ్య, దేవ బీరయ్య, దేవ పర్వతాలు, దేవ ఓదెలు వారి కుటుంబ సభ్యులు వారం రోజులపాటు ఈ పండుగను నిర్వహిస్తారు ఈ పండుగ వేడుకలను చూడడానికి పలు గ్రామాల ప్రజలు వచ్చి తిలకిస్తారు.ద

# బత్తిని రాజు గౌడ్ కి గౌరవ డాక్టరేట్ ప్రదానం



**హైదరాబాద్ వెలుతురు మార్చి 23:**

సామజిక సేవకుడు బత్తిని రాజు గౌడ్ సేవలను అంతర్జాతీయ పీస్ విశ్వవిద్యాలయం గుర్తించి పాండిచ్చేరి తమిళనాడు పట్టణంలో ఆదివారం గౌరవ డాక్టరేట్ అందజేసింది. విశ్వవిద్యాలయ ఇంచార్జి ప్రతినిధులు, ప్రొఫెసర్ Dr.S చల్లాద్రి వైస్ ఛాన్సర్ Dr A ప్రబోధ్ రాజేంద్రన్ చీఫ్ డైరెక్టర్ సౌత్ ఇండియా UNIPC, Dr D లక్ష్మీ కాంతం చైర్మన్ SHRDOC, Dr వల్లపొడి వెంకటరత్నం డైరెక్టర్ NRO, గార్లు రాజు గౌడ్ కి పట్టాని అందజేశారు. బత్తిని రాజు గౌడ్ చేపడుతున్న పేదలకు సాయం , విద్యార్థులకు చేయూత , వృద్దులకు ఆసరా తదితర పనులను పరిశీలించి గౌరవ డాక్టరేట్ అందించాలని ఎంపిక చేశారు. సమాజ అభివృద్ధికి సహకరించిన రాజు గౌడ్ పనితీరు అభినందనీయమని అతిథులు అభినందించారు. ఈ సందర్భంగా డా. రాజు గౌడ్ మాట్లాడుతూ అవార్డులు ఆభరణం కాదని మరింత బాధ్యతను పెంచుతాయన్నారు. ఈ అవార్డు అందించినందుకు విశ్వవిద్యాలయ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తోటివారికి సాయమందించడమే తన లక్ష్యమన్నారు. మానవ సేవయే మాధవ సేవ అని అన్నారు.

# రైతుల ఆత్మహత్యలు పూర్తిగా నివారించాలి

- పంటల బీమా పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి
- అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలి
- నాణ్యమైన విత్తనాలు మరియు ఎరువులు పంపిణీ చేయాలి
- రైతు విభాగం ఆవిర్భావ సమావేశంలో రాచాల యుగంధర్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 23:**

రైతుల ఆత్మహత్యల నివారణకు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేసి, రైతుల ఆత్మహత్యలు పూర్తిగా నివారించాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ పొలిటికల్ జెఎసి రైతు విభాగం ఆవిర్భావ సమావేశం ఏర్పాటు చేశారు. రైతు విభాగం రాష్ట్ర కన్వీనరుగా మక్తల్ నియోజకవర్గానికి చెందిన మారమోని పాండురంగ యాదవ్ గారిని రాచాల నియమించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ పంటల బీమా పథకాన్ని పటిష్టంగా అమలు చేసి, అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులకు వెంటనే రైతు పరిహారం చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాల వారీగా నష్టపోయిన రైతుల వివరాలు సేకరించాలని, నాణ్యమైన విత్తనాలు మరియు ఎరువులు పంపిణీ చేయాలని కోరారు రైతులు పండించిన పంటకు తామే రేటు నిర్ణయించుకునే అవకాశం కల్పించాలని, అప్పుడే రైతులకు ఆర్థిక అభివృద్ధి జరుగుతుందన్నారు. నూతన కన్వీనర్ పాండురంగ యాదవ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో రాష్ట్ర కన్వీనరుగా నియమించిన రాచాల యుగంధర్ గౌడ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని, త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా కమిటీలు వేసి రైతుల పక్షాన పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు గూడుషా, తిరుపతయ్య, శివన్న, నాగన్న, కుమ్మరి తిరుపతయ్య, వెంకటయ్య, రాజు, తిరుమలేశ్, శివ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే..

కరీంనగర్‌లో ఎస్ఆర్ఆర్ మైదానంలో కేసీఆర్ గారు పెట్టి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎక్కడుంది తెలంగాణ అని అప్పటి పీసీసీ అధ్యక్షుడు పిచ్చి ప్రేలాపనలు చేస్తే దానికి స్పందించి కేసీఆర్ గారు రాజీనామా చేస్తే.. రెండు లక్షల ఓట్లతో గెలిపించి కరీంనగర్ దమ్ము చూపించింది. అన్యాయం, వివక్ష, అక్రమాలను కరీంనగర్ గడ్డ సహించదు.. ఎదురిస్తూనే ఉంటుంది. అధికార పక్షానికి ముచ్చెమటలు పట్టిస్తూ.. ప్రతిపక్షం అంటే ఎలా ఉండాలో 15 నెలల నుంచి బీఆర్ఎస్ చూపిస్తోంది. తెలంగాణ ఉద్యమం నుంచి వెనుకడుగు వేస్తే రాళ్లతో కొట్టి చంపాలని చెప్పిన నాయకుడు కేసీఆర్. భూమికి జానెడు లేని వాళ్ళు కూడా ఇవాళ కేసీఆర్ చిత్తశుద్ధిని శంకిస్తున్నారు. కాలం బాలేనప్పుడు వానపాములు కూడా నాగుపాముల లెక్క బుసకొడతాయి. గ్రామ సింహాలు కూడా నిజమైన సినిమాల లెక్క గర్జిస్తాయి చూడాలి తప్పదు. బీజేపీ, కాంగ్రెస్‌లు దొందూ దొందే.. రెండు పార్టీలు తెలంగాణ ప్రయోజనాలకు శత్రువులే, రూ. 15 లక్షలు జన్‌ధన్ ఖాతాల్లో వేస్తామని మోడీ మాట ఇచ్చి మోసం చేసిండు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని 11 సంవత్సరాలలో మోడీ చేసిందేమీ లేదు, 1998 కాకినాడ తీర్మానంలో ఒక ఓటు రెండు రాష్ట్రాలు అన్న బీజేపీ అధికారంలోకి వచ్చి తెలంగాణ ఇవ్వలేదు, తెలంగాణకు మొదటి నుంచి ద్రోహం చేసిన పార్టీ కాంగ్రెస్, తెలంగాణలో ఏ ఊరికి పోయినా రైతు కళ్ళల్లో కన్నీళ్లే కనిపిస్తున్నాయి. కేసీఆర్ ఉన్నప్పుడే మంచిగా ఉండే కాంగ్రెస్ వచ్చినంక బతుకు ఆగమైందంటున్నారు. తెలంగాణ వ్యాప్తంగా పంటలు ఎండిపోతున్నాయి. రైతుబంధు పడక అన్నదాత ఆగం అవుతున్నాడు.రుణమాఫీ కాక రైతులు బ్యాంకుల చుట్టూ చెప్పులురిగేలా తిరుగుతున్నారు. రైతులకు కెసిఆర్ గుర్తుకొస్తున్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుబంధుకు రామ్ రామ్ అవుతుందని కేసీఆర్ గారు ముందే హెచ్చరించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే పోలీస్ రాజ్యం, అణిచివేతల రాజ్యం, మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి తప్పకుండా వస్తుంది. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే ఏ ఒక్కరిని వదిలిపెట్టే సమస్య లేదు, రిటైర్ అయి వేరే దేశానికి పోయినా తిరిగి రప్పించి అన్ని లెక్కలు సెటిల్ చేస్తాం. ఊరుకునే ప్రసక్తే లేదు. ఇదివరకు ఒక లెక్క.. ఇప్పటినుంచి ఒక లెక్క, రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా కేసీఆర్ గారిని తలుచుకుంటున్నారు. 73% జీతం పెంచి మమ్మల్ని కడుపులో పెట్టుకొని చూసుకున్నాడు.. కేసీఆర్ అని ప్రభుత్వ ఉద్యోగులు గుర్తుచేసుకుంటున్నారు. ఈ ప్రభుత్వాన్ని నమ్మి ఐదు డీఏలు కోల్పోయామని బాధపడుతున్నరు. ఒకటో తారీకు జీతం ఇచ్చుడే ఎక్కువ అని ముఖ్యమంత్రి మాట్లాడే పరిస్థితి, కాంగ్రెస్ నాయకుల మాటలను నమ్మి మోసపోయామని నిరుద్యోగులు చెప్తున్నారు. 15 నెలల్లో ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదని బాధపడుతున్నారు. తిరిగి ఎన్నికలు వస్తే సత్తా చూపించి గులాబీ జెండా మళ్లీ ఎగురవేయాలన్న కసి మీద రాష్ట్రమంతా ఉంది. ఏప్రిల్ 27 వరంగల్ సభకు లక్షలాదిగా తరలి రావాలి. బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని మాట్లాడుతున్న సన్నాసుల నోళ్లు మూతలు పడేలా బహిరంగ సభను బంపర్ హిట్ చేద్దాం. భారత ప్రభుత్వం చెప్పినట్టు కుటుంబ నియంత్రణను అద్భుతంగా పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు డీలిమిటేషన్‌తో తీవ్ర అన్యాయం జరగబోతుంది జనాభా తగ్గిన దగ్గర ఎంపీ సీట్లు తగ్గిస్తామని మోడీ అంటున్నాడు. ఉత్తర్ ప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో జనాభా ఎక్కువగా ఉంది. అక్కడ ఎంపీ సీట్లు పెంచుతామని మోడీ మన మెడ మీద డీలిమిటేషన్ కత్తి పెట్టిండు. తెలంగాణకు మోడీ ఏం చేసిండో చెప్పమంటే బండి సంజయ్ ఏం చెప్పలేదు. ఒక బడి తేలేదు.. ఒక గుడి కట్టలేదు.. గుడికట్టినా.. బడి కట్టినా.. కరీంనగర్‌కు మెడికల్ కాలేజ్ తెచ్చినా.. కరీంనగర్‌ను స్మార్ట్ సిటీగా డెవలప్ చేసిన అది బీఆర్ఎస్ ఘనతే, కాళేశ్వరం నీళు తెచ్చి చివరి గ్రామాలకు కూడా సాగునీళ్ళు ఇచ్చినం.. మానేరు నదిని ఒక సజీవ జలదృశ్యంగా మార్చినం, రివర్స్ పంపింగ్‌తో కోరుట్ల, జగిత్యాల, చొప్పదండి నియోజకవర్గాలకు నీళ్లు ఇచ్చినం, ఎస్సారెస్పీ వరద కాలువను పూర్తిస్థాయి రిజర్వాయర్‌గా మార్చిన ఘనత కేసీఆర్‌ది, ఉమ్మడి కరీంనగర్ జిల్లాను సస్యశ్యామలం చేసినం, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లను జిల్లాగా చేసినం. జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, ఒక నర్సింగ్ కాలేజ్ పెట్టినం, 280 ఉన్న గురుకుల పాఠశాలను 1022 కు పెంచినం. ఒక్కో గురుకుల విద్యార్థి మీద సంవత్సరానికి రూ. 1,20,000 ఖర్చు చేసిన ఒకే ఒక్క నాయకుడు కేసీఆర్, తెలంగాణ జనాల ఖాతాలో వేయకుండా ఢిల్లీలో ఉన్న రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ఖాతాల్లో టైంకు రేవంత్ రెడ్డి డబ్బులు వేస్తున్నాడు, అర చేతిలో వైకుంఠం చూసి తప్పుడు వ్యక్తులను ఎన్నుకుంటే ఐదేళ్లు శిక్ష అనుభవించాల్సి వస్తుంది, అసూయ, ద్వేషం, ఆశ ఈ మూడే బీఆర్ఎస్ ఓటమికి కారణాలు. కేసీఆర్ మీద ద్వేషం నింపి జనాల మనసు మార్చారు. ఇవాళ దొర పోయి దొంగ వచ్చి ముఖ్యమంత్రి కుర్చీలో కూసున్నడు. బీఆర్ఎస్ ఓటమిలో ప్రజల తప్పేం లేదు. చేసిన పని చెప్పుకోవడంలో విఫలమయ్యాము. మోసపోతే గోస పడతామని కేసీఆర్ గారు చెప్పిన మాటను జనాల్లోకి తీసుకపోవడంలో ఫెయిల్ అయినం, 75 సంవత్సరాల భారతదేశ చరిత్రలో నంబర్ వన్ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గ్రోక్ చెబుతుంది. దుర్మార్గుల చేతుల్లో ఆగమవుతున్న తెలంగాణను కాపాడాలంటే ఒక్క కేసీఆర్ గారి వల్లనే సాధ్యం, పదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన కేసీఆర్ గారికి అధికారం మీద మోజులేదు. బీఆర్ఎస్ గెలవడం చారిత్రక అవసరం, తెలంగాణ ప్రజల బాగు కోసం ఖచ్చితంగా బీఆర్ఎస్ మళ్లీ గెలవాలి. ఏప్రిల్ 27 తర్వాత మెంబర్షిప్ కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ఆ తర్వాత కొత్త కమిటీలు ఏర్పాటు చేస్తాం. పార్టీని కాపాడే వాళ్లకే పెద్ద పీట వేస్తాం. ప్రజల్లో ఉండకుండా ఎమ్మెల్యే చుట్టూ తిరిగే వాళ్లకు అవకాశం ఉండదు. బీజేపీ, కాంగ్రెస్ మోసాన్ని ఎండ కట్టాలి. తెలంగాణలోని అన్ని వర్గాలకు జరిగిన అన్యాయాన్ని లెక్కలతో సహా చెప్పే సత్తా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులకు ఉండాలి. జిల్లా పార్టీ ఆఫీసుల్లో కార్యకర్తలకు నాయకులకు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించుకోవడానికి మేమంతా కష్టపడతాం. రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 13కు 13 స్థానాల్లో గులాబీ జెండా ఎగరాలి. కేసీఆర్ గారు టికెట్ ఎవరికీ ఇచ్చినా కార్యకర్తలు అంతా అతని గెలుపు కోసం కష్టపడాలి. క్యాండిడేట్ ఎవరైనా కొట్లాడేది కేసీఆర్ కోసమే. కేసీఆర్ గారిని తిరిగి ముఖ్యమంత్రిని చేస్తామని ప్రతి ఒక్క కార్యకర్త శపథం చేయాలి.

# శ్రీ వెంకటేశ్వర కాలనీలో ఘనంగా పోచమ్మ తల్లికి బోనాలు ...

- దేవాలయానికి పోటెత్తిన భక్తులు..
- అమ్మవారికి ఒడి బియ్యం , బోనాలు సమర్పించిన మహిళలు...







**కరీంనగర్ వెలుతురు మార్చి 23:**

కరీంనగర్ నగరపాలక సంస్థ ఎనిమిదో డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పోచమ్మ దేవాలయం ఆదివారం రోజున భక్తులతో కిటకిటలాడింది. శ్రీ వెంకటేశ్వర కాలనీ ప్రజలు , మహిళలు పోచమ్మకు ఘనంగా బోనాలను సమర్పించి చల్లంగా చూడాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయాన్ని చేరుకుని ప్రదక్షిణలు చేసి, ఓడి బియ్యంతో పాటు నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు చిందం నరసయ్య, బాధ్యులు సల్ల రాజయ్య, గడప శేఖర్, ఐతం వెంకన్న, సిరిపురం శ్రీనివాస్, మల్లేశం, బైరి లక్ష్మయ్య, మృత్యుంజయం , చిందంముత్యం , కొమురన్న ,సంపత్, వరాల నరసింగం, చిందం అంజి , బొమ్మిడి విజయ్ , రాములు, బండి కుమార్, మొగిలి, రాజిరెడ్డి, సుధాకర్ రెడ్డి , బూట్ల కరుణాకర్, రాజేందర్ , విద్య సాగర్, నారాయణ, మల్లయ్య కవ్వలవెంకన్న , కొట్టాల శ్రీనివాస్, ఆలుగోట మహేష్, వెంకటరమణ, తోట నరేష్, సురేష్ , మహేష్ , మనోహర్ , సాయి, అక్షయ్ , రమేష్, ప్రవీణ్ , రాజు, శ్రీధర్, తదితరుల పాటు శ్రీ వెంకటేశ్వర కాలనీ మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నాసిరకం ఇసుక తో సీసీ రోడ్లు

- తాండూర్ మండలం కాంగ్రెస్ నాయకుల కనుసన్నల్లో పనులు
- దిక్కున చోట చెప్పుకో అంటూ కాంగ్రెస్ నాయకుని వీరంగం
- ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అండదండలతో సీసీ రోడ్లు



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 23**

మంచిర్యాల జిల్లా తాండూరు మండల కేంద్రంలోని పలు వాడలలో సిసి రోడ్లు నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి సీసీ రోడ్ల పనులు నిర్వహించాలని స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామికి పనులు అప్పగించగా ఎమ్మెల్యే తన అనుచరులైన తాండూరు మండలం కాంగ్రెస్ నాయకులకు సిసి రోడ్ పనులు అప్పగించారు. తాండూరు మండల కాంగ్రెస్ నాయకులు కాంట్రాక్టర్ కు వత్తాసు పలుకుతూ నాసిరకం ఇసుకతో పనులు కానిస్తున్నారు ఇది ఏమని అడిగిన వెలుతురు జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ తాండూరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఈ ఇసుకనే వాడతాం మమ్ముల ఎవరు ఏం చేయలేరు నీకు దమ్ముంటే దిక్కున చోట చెప్పుకోమంటూ ఎద్దేవ చేశారు. తాండూరు మండలంలో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను సంబంధిత అధికారులు మరియు జిల్లా కలెక్టర్ స్పందించకపోతే మూడు నాళ్ల ముచ్చటగా సీసీ రోడ్లు దెబ్బ తినే అవకాశం లేకపోవడం. తాండూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఓవర్ యాక్షన్కు అధికారులు బ్రేక్ వేస్తారా లేకుంటే చూసి చూడనట్టు వదిలేస్తారు జిల్లా అధికారైన కలెక్టర్ స్పందించకపోతే కోట్లు రూపాయలు వెచ్చించి ప్రజాధనాన్ని దుర్వినియోగం కాక మానదు అని తాండూరు మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.









# అందాల పోటీల ఏర్పాటుక పైసలుంటాయి కానీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ కు పైసలుండవా

- జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు మార్చి 23:**

దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆటలాడుకోవడం సరికాదని వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందాల పోటీల ఏర్పాటుకు పైసలుంటాయి కానీ ఫీజు రీయంబర్స్మెంట్ కు పైసలుండవా అని లింగంగౌడ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్కాలర్‌షిప్స్,ఫీజు



రియంబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడం అంటే పేద విద్యార్థులను విద్యకు దూరం చేసినట్టే అన్నారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 8 వేల కోట్ల పైచిలుకు ఫీజు బకాయిలను విడుదల చేయాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా భారీ స్థాయిలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం నాయకులు రవీందర్ పాల్గొన్నారు.

# సంపాదకీయం..

## యాంటీ ఇండియా టెర్రరిస్టుల గుండెల్లో టెర్రర్

ఎప్పుడు ఎవడొస్తాడో తెలియదు! ఎలా వేసేస్తాడో అర్థం కాదు! వారి చావు ఎంత ఘోరంగా ఉంటుందో.. అస్సలు ఊహించలేరు. వారి నేల మీదే.. క్షణాల్లో ఖతమైపోతున్నారు. టెర్రర్ ఎటాక్స్‌ని ప్లాన్ చేస్తున్న టెర్రరిస్టులందరి గుండెల్లో ఇప్పుడు టెర్రర్ మొదలైంది. పాకిస్థాన్ ఉగ్రవాదులకైతే.. కంటిమీద కునుకు లేకుండా పోయింది. ఎక్కడున్నా.. ఎంత రహస్య ప్రదేశంలో దాక్కున్నా.. వారి చావు వారిని వెతుక్కుంటూ వచ్చేస్తోంది. ఒక్కొక్కరి ప్రాణాలు తీసేస్తోంది. గుర్తుతెలియని వ్యక్తుల చేతిలో వరుసగా హతమవుతున్నారు మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టులు. మొన్నటికి మొన్న కుల్ భూషణ్ జాదవ్ కిడ్నాప్ వెనకున్న మతపెద్ద హతమయ్యాడు. ఇప్పుడు.. 26/11 ముంబై దాడుల ప్రధాన సూత్రధారి అయిన హఫీజ్ సయీద్ మేనల్లుడు.. అబూ కతల్ పాకిస్థాన్‌లోనే ఖతమయ్యాడు.కొన్నాళుగా గుర్తుతెలియని వ్యక్తులు అనేకమంది భారత వ్యతిరేక శక్తులను ఖతం చేస్తున్నారు. లేటెస్ట్‌గా.. ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా వ్యవస్థాపకుడైన హఫీజ్ సయీద్ మేనల్లుడు.. అబూ కతల్ హతమయ్యాడు. తన అనుచరులతో కాన్వాయ్‌లో వెళ్తుండగా.. ఒక్కసారిగా గుర్తు తెలియని వ్యక్తులు బుల్లెట్ల వర్షం కురిపించారు. ఈ దాడిలో అబూ కతల్‌తో పాటు అతని బాడీగార్డ్స్ కూడా చనిపోయారు. నిత్యం పాకిస్థాన్ ఐఎస్ఐ నీడలో సంచరించే అబు కతల్‌ని.. ఇలా లేపేయడం హాట్ టాపిక్‌గా మారింది. హఫీజ్ సయీద్, అబూ కతల్ హిట్ లిస్టులో ఉన్నారని ఐఎస్ఐకి తెలుసు. వాళ్లను.. పదేళ్లుగా జాగ్రత్తగా కాపాడుతూ వస్తుందనే సమాచారం ఉంది. అబూ కతల్‌కి ఐదు మారుపేర్లు ఉన్నాయి. హఫీజ్ సయీద్.. లష్కరే తోయిబాకి చీఫ్ అయినా.. తన మేనల్లుడైన అబూ కతల్‌ని చీఫ్ ఆపరేషనల్ కమాండర్‌గా నియమించాడు. ప్లాన్ హఫీజ్ వేస్తే.. దానిని అమలు చేసేది అబు కతల్.లష్కరే తోయిబా ఉగ్రవాది అబూ కతల్.. ఇండియాలో మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్‌గా ఉన్నాడు. 2023లో రాజోరి జిల్లాలో జరిగిన ఉగ్ర దాడి, 2024 రియాసి జిల్లాలో జరిగిన బస్సు దాడిలో పాల్గొన్నాడు అబూ కతల్. ఇవి మాత్రమే కాదు జమ్మూకశ్మీర్‌లో అనేక దాడులకు ఇతనే బాధ్యుడు. అందువల్ల.. ఎన్ఐఏతో పాటు ఇండియన్ ఆర్మీ, ఇతర భద్రతా సంస్థల హిట్ లిస్టులో ఉన్నాడు. 2024 జూన్ 9న రియాసి జిల్లాలో.. శివకోరి గుహలో ఉన్న శివాలయాన్ని దర్శించుకునేందుకు వెళ్తున్న హిందూ యాత్రికుల బస్సుపై దాడి చేశారు.అబూ కతల్ నాయకత్వంలో జరిగిన ఈ దారుణమైన దాడిలో.. 9 మంది పౌరులు మరణించారు. 40 మందికి పైగా ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ఉగ్రదాడి తర్వాత రియాసి జిల్లాలో కొత్త భయాందోళన మొదలైంది. 2023 జనవరిలో రాజోరి జిల్లాలోని దంగ్రీ గ్రామంలో నలుగురు ఉగ్రవాదులు ప్రవేశించి.. పౌరులని లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపారు. ఈ ఉగ్రదాడిలోనూ అబూ కతల్ పాత్ర ఉంది. ఈ దాడిలో ఇద్దరు పిల్లలు సహా ఏడుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గాయపడ్డారు.జమ్మూకశ్మీర్ సరిహద్దు గ్రామాల్లోని యువకులకు డబ్బు ఆశ చూపి.. లష్కరే తోయిబాలోకి రిక్రూట్ చేస్తున్నాడు అబు కతల్. అదొక్కటే కాదు.. మైనారిటీ సమాజానికి చెందిన పౌరులని, భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకొని ఎటాక్స్ చేయడంలో అబూ కతల్ పాత్ర ఉంటుంది. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులకు శిక్షణ ఇవ్వడం, బోర్డర్ దాటి చొరబడటం, పౌరులని లక్ష్యంగా చేసుకొని దాడులు చేయడం, అశాంతి సృష్టించేందుకు ప్రయత్నించడం లాంటివన్నీ.. అబూ కతల్ కనుసన్నల్లోనే జరుగుతుంటాయి. వీటన్నింటిపై లోతైన దర్యాప్తు తర్వాత ఐదుగురు నిందితులపై ఎన్ఐఏ ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. వీరిలో ముగ్గురు పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా కమాండర్లు ఉన్నారు. అందులో.. అబూ కతల్, సైఫుల్లా అలియాస్ సాజిద్ జట్, మహమ్మద్ ఖాసిం ఉన్నారు.జమ్మూకశ్మీర్‌ని అస్థిరపరిచేందుకు దాడులు ప్లాన్ చేయడం, పాకిస్థాన్ నుంచి వచ్చే సూచనల్ని అమలు చేయడం లాంటివి చేయడంలో ఇతనిదే కీలకపాత్ర. అలాంటి.. అబూ కతల్ ఇప్పుడు గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో హతమవడంతో.. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదంపై పోరాటంలో.. ఓ ముఖ్యమైన పరిణామానికి నాంది పలుకుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయ్. పాకిస్థాన్ టెర్రరిస్టులకు, ఖలిస్థాన్ వేర్పాటువాదులందరికీ.. ఇప్పుడు గుర్తు తెలియని వ్యక్తుల భయం పట్టుకుంది. ఇదంతా.. కొత్తగా జరుగుతున్నదేమీ కాదు. కొన్ని నెలలుగా నడుస్తున్న వ్యవహారమే. ఇప్పటికే.. ఈ తరహాలో చాలా మంది హతమయ్యారు. ఇక ముందు కూడా ఇది కొనసాగుతుందనే సంకేతాలిస్తున్నారు.ఊరు లేదు.. పేరు లేదు.. స్ట్రాంగ్ ఎవిడెన్స్ లేదు. ఉగ్రవాదులను ఏరిపారేస్తున్న గుర్తు తెలియని వ్యక్తుల జాడ కూడా తెలియట్లేదు. ఎవరు చంపేస్తున్నారో అస్సలు అర్థం కావట్లేదు. ఇదంతా.. మూడు నాలుగేళ్లుగా జరుగుతున్న వ్యవహారమే. ఇప్పటికే.. ఇలాంటి హత్యలు చాలానే జరిగాయ్. సిరీస్ ఆఫ్ ఈవెంట్స్‌ని చూశాక.. ఇప్పుడిప్పుడే అందరిలోనూ అనుమానం కలుగుతోంది. మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదులందరినీ.. ఒకరి తర్వాత ఒకరిని హతమారుస్తున్నారు గుర్తు తెలియని వ్యక్తులు.ముఖ్యంగా.. భారత్‌కు శత్రువులుగా ఉన్న వాళ్లు, ఇండియా హిట్ లిస్టులో ఉన్న వాళ్లంతా.. విదేశాల్లో హతమైపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇలా.. గుర్తు తెలియని వ్యక్తులు దాడులు చేస్తుండటంతో.. చాలా మంది ఉగ్రవాదులు పాకిస్థాన్‌లోని రహస్య ప్రదేశాల్లో దాక్కుంటున్నారు. . లష్కరే తోయిబా చీఫ్ హఫీజ్ సయీద్‌కు, జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు అత్యంత సన్నిహితులైన వాళ్లు కూడా.. గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో హతమయ్యారు. భారత వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్న ఎందరో తీవ్రవాదులు, ఖలిస్థానీ ఉగ్రవాదులంతా ఒక్కొక్కరిగా ప్రాణాలు కోల్పోతున్నారు. లష్కరే తోయిబాకు చెందిన అబ్దుల్ సలామ్ భుట్టావి, జియార్ రెహమాన్, అబూ ఖాసిం, ముఫ్తీ ఖైజర్ ఫరూక్, సర్దార్ హుస్సేన్ లాంటివాళ్లంతా.. పాకిస్థాన్ గడ్డ మీదే హత్యకు గురయ్యారు. ఇక.. జైషే మహ్మద్‌కు చెందిన ఉగ్రవాదులు దావూద్ మాలిక్, షాహిద్ లతీఫ్, అతని సోదరుడు హారిస్ హాషిమ్, జహూర్ మిస్త్రీ కూడా పాక్ నేల మీదే ప్రాణాలు కోల్పోయారు.నిషేధిత ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ చీఫ్ హర్దీప్ సింగ్ నిజ్జర్ కెనడాలో గుర్తుతెలియని వ్యక్తుల చేతిలో హతమయ్యాడు. అతనే కాదు.. ఖలిస్థాన్ ఉగ్రవాదులుగా పేరున్న సుఖ్దూల్ సింగ్, రిపుదామన్ సింగ్ కూడా కెనడాలోనే హత్యకు గురయ్యారు. అవతార్ సింగ్.. లండన్‌లో మర్డర్ అయ్యాడు. పరంజిత్ సింగ్, హర్విందర్ సింగ్ సందూ.. లాహోర్‌లో గుర్తుతెలియని వారి చేతిలో చనిపోయారు. ఇక.. భారత్‌లో ఉగ్రదాడులకు పాల్పడిన బషీర్ అహ్మద్ పీర్, సయ్యద్ ఖలీద్ రజా, ఎజాజ్ అహ్మద్.. లాంటోళ్లంతా చనిపోయారు. ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఎఐ–814 హైజాకర్లలో ఒకరైన మిస్త్రీ జహూర్ ఇబ్రహీంని కూడా కరాచీలో కాల్చి చంపారు.2022 నుంచి ఇప్పటివరకు ఇదే తరహాలో.. చాలా మంది ఉగ్రవాదులు, భారత వ్యతిరేక శక్తులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఓ వైపు ఈ మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల్ని కనిపెట్టేందుకు భారత ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేస్తోంది. ఇదే సమయంలో ఉగ్రవాదులంతా హత్యకు గురవడం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ఉన్న అనుమానాలు, ఆరోపణల మేరకు పాకిస్థాన్ సైన్యం ఎంత రక్షణ కల్పించినా.. ఏ ఉగ్రవాది కూడా సేఫ్‌గా లేడనే విషయం అర్థమవుతోంది. ఇందుకు.. వరుసగా జరుగుతున్న ఉగ్రవాదుల ఏరివేత ఎపిసోడ్లే బిగ్ ఎగ్జాంపుల్. ఏదో ఒకరోజు వాళ్లంతా.. గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో బలైపోక తప్పదంటున్నారు. ఎంత సెక్యూరిటీ ఉన్నా.. వాళ్లంతా సురక్షితంగా లేరనే విషయం తెలుస్తోంది. ఎక్కడున్నా.. ఎలాంటి చోట దాక్కున్నా.. ఎంత సేఫ్‌గా ఉన్నామని అనుకున్నా.. ఏదో ఒక రోజు చావు వాళ్ల దాకా వెళ్తుందనే విషయం.. ఇప్పటికే అర్థమై ఉంటుందంటున్నారు.

## ఇబ్రహీంపట్నం పట్నం శాసన సభ్యుడు మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసిన మాసబ్ చెరువు పరిరక్షణ సమితి సభ్యులు

**ఇబ్రహీంపట్నం వెలుతురు మార్చి 23:**
మాసబ్ చెరువులో అక్రమంగా వేసిన రోడ్ ను పోసిన మట్టిన హైడ్రా అధికారులు తొలగిస్తున్న విషయం విధితమే. అయితే ఆలా అధికారులు స్పందించి అక్రమ కబ్జాలను తీసివేయడంలో గౌరవ ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఇటీవల శాసన సభలో ప్రస్తావించినందుకే హైడ్రా అధికారులు స్పందించి పనులు ప్రారంభించారని ఆదివారం రోజున మాసబ్ చెరువు పరిరక్షణ సమితి అధ్యక్షుడు బచ్చిగళ్ళ రమేష్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి గారిని వారి నివాసం లో కలిసి అభినందనలు తెలిపారు. మాసబ్ చెరువు లో ఆక్రమంగా కబ్జా అయినా ప్రాంతాన్ని గుర్తించి సాగర్ హైవే ప్రక్కన ఉన్నసర్వే నంబర్ 205 లో పోసిన మట్టిని అలాగే గత రెండు సంవత్సరాల నుండి పోసిన వినాయక వ్యర్థాలను వెంటనే తొలగించాలని ఎమ్మెల్యే గారిని కోరడమైనది. అలాగే మస్కతి కి ఎదురుగ ఏర్పడ్డ తాజ్ హెూటల్ బఫ్ఫర్ జోన్ లో ఉందని దానికి ఎలా పర్మిషన్ ఇచ్చారని కాబట్టి దాని పైన కూడా పూర్తి



విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది దానికి స్పందించిన ఎమ్మెల్యే వెంటనే స్థానిక కమీషనర్ గారికి ఫోన్ చేసి వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. చెరువు కబ్జా విషయం లో ఎవ్వరిని ఉపేక్షించేది లేదని అందులు కాంగ్రెస్ వారి ప్రమేయం ఉన్న ఊరుకునేది లేదని వారు అన్నారు ఈ కార్యక్రమం లో మాసబ్ చెరువు పరిరక్షణ సమితి సభ్యులు కొంతం యాదిరెడ్డి, గుత్త మహేందర్ రెడ్డి, బొక్క వంశీధర్ రెడ్డి, ఆశీర్వాదం, భాస్కర్, శ్యామల,జంగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఆన్ లైన్ బెట్టింగ్ లతో జీవితం ముగిస్తున్న యువత

- **తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్**

**హైదరాబాద్ వెలుతురు మార్చి 23:**
ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్ కు వ్యసనపరులై బలవన్మరణాలకు పాల్పడుతూ ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్ లు పెట్టి కుటుంబాన్ని రోడ్డున పడేస్తూ ఈజీగా డబ్బులు సంపాదించేందుకు కొందరు క్రికెట్ బెట్టింగ్ కు యువత మొగ్గుచూపుతున్నారని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు, బిసి సాధికారిక సంఘం గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు, యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ తెలియజేస్తూ ముఖ్యంగా ఐపిఎల్ క్రికెట్ వేళ



విపరీతంగా డబ్బులు చేతులు మారుతుంటాయి. ఎవరో ఒకరు డబ్బులు గెలుచుకున్నారనే వెర్రితనంతో మీరు ఆ వలలో పడి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకున్నారని. రసవత్తరంగా సాగే క్రికెట్ మ్యాచ్ లను చూసి ఎంజాయ్ చేయండి.కానీ ఆన్ లైన్ బెట్టింగ్ ల జోలికి వెళ్లకండి,ఆత్మహత్యలు మాని ధైర్యంగా బెట్టింగ్ భూతాన్ని తరిమికొట్టేందుకు ముందుకు రావాలని ఎవరైనా బెట్టింగ్ ఆడితే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించిన తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు, బిసి సాధికారిక సంఘం గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు, యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్

## భగవద్గీత ఫౌండేషన్‌కు ప్రతి హిందువు సహాయం చేయాలి

- శంకర్పల్లి సేవా ఫౌండేషన్

**శంకర్పల్లి వెలుతురు మార్చి 23**
శ్రీకృష్ణ పరమాత్ముని సంపూర్ణ భగవద్గీతను పాడి ప్రపంచానికి అందించి హిందూ ధర్మం కోసం తపిస్తున్న



భగవద్గీత ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ గంగాధర్ శాస్త్రి సేవలకు ప్రతి భారతీయుడు సహాయం చేయాలని శంకర్పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ పేర్కొన్నాడు. ఆదివారం నాడు శంకర్పల్లి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవపేట్ మండలం వట్టిమినపల్లి గ్రామానికి చెందిన యువకులు గీత పారాయణం చేసే పిల్లలను తీసుకెళ్లి నగరంలోని ఆయన కార్యాలయంలో కలిసి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా భగవద్గీత ఫౌండేషన్ అభివృద్ధికి తమ వంతు సహాయంగా సేవా ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఘంటసాల అనారోగ్యం వల్ల మిగిలిపోయిన 700 శ్లోకాలను గంగాధర్ శాస్త్రి గారు ఏడేళ్ల పాటు సంపూర్ణ భగవద్గీతను పడటానికి తన



ఆస్తిని కాక జీవితాన్ని అంకితం చేసిన గంగాధర్ శాస్త్రి త్యాగం అద్భుతమైనదని పేర్కొన్నారు. సనాతనధర్మాన్ని హిందూ సంస్కృతిని ప్రపంచానికి తెలియజేయడానికి ఆలయం లాంటి అద్భుతమైన యూనివర్సిటీ భవనం కోసం ప్రభుత్వం స్థలాన్ని కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం ఫౌండేషన్ భగవద్గీత ఫౌండేషన్ చైర్మన్ గంగాధర్ శాస్త్రి మాట్లాడుతూ ప్రతి ఇంట గీత జ్యోతి వెలగాలని ఆ విధంగా తల్లిదండ్రులు పిల్లలను తీర్చిదిద్దాలని సూచించారు పిల్లలు పాడిన శ్లోకాలను విని అభినందించి ఈ పిల్లలకు గీతా పారాయణం మీద శ్రద్ధ కలిగేలా ప్రోత్సహిస్తున్న వెంకటయ్యను మెచ్చుకున్నారు. ప్రస్తుతం గీతా పారాయణం ప్రతి గ్రామంలోని పిల్లలు విద్యార్థులు యువకులు మహిళలు పటిస్తే సర్వ కార్యసిద్ధి కలుగుతుందని ఆయన పిలుపునిచ్చారు ఆయన చేతుల మీదుగా పిల్లలందరికీ భగవద్గీత బుక్స్ ని అందించారు. ఈ కార్యక్రమంలో సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వేనేంద్ర చారి టీచర్ కళావతి లక్ష్మణ్ , విద్యార్థులు , యాదగిరిగుట్ట ఆలయ సీఈవో పాల్గొన్నారు.

## విస్తరణలో జాప్యం.. ప్రమాదాలకు నిలయం..

- **పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు....**

**వెలుతురు, తుక్కుగూడ మార్చి 23 :**
అధికారుల నిర్లక్ష్యం ప్రజాప్రతిని ధుల పట్టింపు లేని ధోరణితో మం డలంలో నిత్యం ప్రమాదాలకు నిల యంగా మారింది. ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో తుక్కు గూడ మున్సిపాలిటీ రావిరాల గ్రా మంలోని రోడ్డుతో భయాందోళనలో గురవుతున్నారు. ప్రత్యేకంగా రావి రాల చెరువు కట్ట మూల మలుపు లో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతి రోజు ఈ రహ దారిలో వేలది వాహనాల రాకపో కలు జరుగుతాయి. వారంలో రెం డు, మూడు సార్లు ప్రమాదాలు జ రుగుతున్నాయని స్థానికులు వాపో తుతున్నారు. మునిసిపల్ అధికా రులకు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోవడం లేదు. దీంతో ఈ రహదారి సమీపంలో



ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధి కారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి కనీసం రహదారిపై స్పీడ్ బ్రేకర్స్, లైట్స్, డేంజర్ బొడ్స్, రేడి యం స్టిక్కర్స్ ను వేపించి వాహన దారులని కాపాడాలని, మరొక్కక ప్రాణం పోక ముందే చర్యలు తీసు కోవాలని రావిరాల గ్రామ ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

## విప్లవ యువకిశోరాలు షాహిద్ భగత్ సింగ్,రాజ్ గుర్,సుఖ్ దేవులకు ఇవే మా నివాళులు

- జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 23:**
రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదాలతో దిక్కులు పిక్కటిల్లేలా గర్జిస్తూ, దేశ స్వాతంత్ర్యం కోసం పార్లమెంట్ లో పొగబాంబులను విసిరి, 23ఏండ్ల వయస్సులోనే చిరునవ్వుతో ఉరికొయ్యలపై ఉయ్యాల లూగిన విప్లవ యువ కిశోరాలు షహిద్ భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ లని వారి స్పూర్తి,పోరాట చైతన్యాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- **తెలంగాణ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరత్**



**వెలుతురు, హైదరాబాద్ మార్చి 23:**
వడగండ్ల వర్షంతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపరి హారాన్ని అందించి ఆదుకోవాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె. దశరత్ అన్నారు. నల్లకుంటలోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులు వేల రూ పాయలు పెట్టుబడి పెట్టి వరి, మొక్క జొన్న సాగు చేశారని, తీరా చేతి కొచ్చే సమయంలో సాగు నీరందక పంట లు ఎండిపోయి రైతులు కన్నీరు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు కష్టపడి పండిం చిన వరి, మొక్కజొన్న పంటలు చేతికందె సమయంలో ప్రకృతి వైపరిత్యంతో అపార నష్టం జరిగిం దని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలన్నారు. ఎండి పోయిన పంటలను అధికారులు పరిశీలించి నష్టాన్ని అంచనా వేయ డంలో విఫలం చెందారని విమర్శించారు. నష్టపోయిన ప్రతి ఎకరానికి రూ.50 వేల నష్ట పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలకు సన్నద్ధమవుతామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రధానోత్సవం

- **ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్న గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు మార్చి 23:**
జి.వి.ఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నారాయణగూడ లోని జివిఆర్ కరాటే అకాడమీ లో జరిగిన కలర్ బెల్ట్ గ్రేడింగ్ కార్యక్రమంలో 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఉత్తీనులైన విద్యార్థులకు హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్న గౌడ్ గారి చేతుల మీదుగా బెల్టులు సర్టిఫికెట్ల ప్రధాన ఉత్సవం జరిగింది ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి రామన్న గౌడ్ గారు మాట్లాడుతూ కరాటె విద్య వయసుతో నిమిత్తం లేదని అన్ని వయసుల వారికి వర్తిస్తుందని, విద్యార్థులకు యువతి,యువకులకు ఎంతో అవసరమని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని యువత శక్తివంతులైన అప్పుడు దేశం ప్రతిష్ట పెరుగుతుం దని చెప్పారు. కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మ విశ్వాసం తోపాటు మనోధైర్యం , మరియు మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చని విద్యార్థులే రేపటి పౌరులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జీ.వి.ఆర్. కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్ గోపాల్ రెడ్డి మరియు బ్లాక్ బెల్ట్ లు కరీం, అమృత రెడ్డి , గణ సంతోషిణి రెడ్డి, రంజిత్ సింగ్ , రాజు, శాన్వి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## కీ. శే శ్రీమతి పాండాలా అమృత గారి దశదిన కర్మ కు హాజరై నివాళులర్పించిన రంగారెడ్డి జిల్లా బిజెపి నాయకులు

**రంగారెడ్డి జిల్లా వెలుతురు మార్చి 23:**
రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి బొడిగె రామాదేవి మాతృమూర్తి కీ. శే శ్రీమతి పాండాల అమృత గారి దశదిన



కర్మ కు హాజరైన నివాళులర్పించిన రంగారెడ్డి జిల్లా పూర్వపు అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి రాష్ట్ర క్రమశిక్షణ కమిటి సభ్యులు బోసుపల్లి ప్రతాప్ జిల్లా సీనియర్ నాయకులు వడ్డేపల్లి పాపయ్య గౌడ్ రాష్ట్ర ఎస్సిమోర్చా కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్ బలిజగూడ మాజి సర్పంచ్ వీర స్వామీ గౌడ్ బొడిగే రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఆయుష్మాన్ రిహాబిలిటేషన్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**వెలుతురు, వనస్థలి పురం, మార్చి 23:**
రంగారెడ్డి జిల్లా ఎల్ బి నగర్ నియోజక వర్గం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్.సీ.ఐ. కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ రిహాబిలిటేషన్ సెంటర్ (హాస్పిటల్) ను ఆదివారం నాడు ఎల్.బి.నగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలను అందించాలని సూచించారు, ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యం అందేలా కృషి చేయాలని వైద్యులను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కోరారు, ఈ కార్యక్రమంలో వైద్య నిర్వహణ సిబ్బంది మరియు ఇతర వైద్యులు పాల్గొన్నారు.

# మహేశ్వరాన్ని ఫ్యూచర్ సిటిలో కలపాలని మంత్రి శ్రీధర్ బాబుకు వినతి



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 23:**
మహేశ్వరం మండలం మొత్తాన్ని ఫ్యూచర్ సిటిలో కలపాలని రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కు అఖిల పక్ష నాయకులు విజ్ఞప్తి చేశారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నాడు మినిస్టర్ క్వార్టర్స్ లో వారు భేటీ అయ్యారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటిలో కలిపేందుకు ప్రయత్నిస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. కేఎల్ఆర్ గతం నుంచి కందుకూరు, మహేశ్వరం మండలాలను కలపాలని కోరినట్లు శ్రీధర్ బాబు గుర్తు చేశారు. ప్రజల ఆకాంక్ష, అఖిల పక్ష నాయకుల అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకుని మహేశ్వరం మండలం మొత్తాన్ని ఫోర్త్ సిటీలో కలిపి ఇక్కడి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మహేశ్వరం మండలం అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# నూతన ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యం కు సన్మానం.



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చి 23 :**
శాసన మండలి సభ్యునిగా నూతనంగా ఎన్నికైన సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ను సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, ఏఐటీయూసీ జాతీయ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు లను చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం శాసనమండలి లో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, ఉడత రామలింగం, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు, రొండి నరసింహ, భాస్కర్, చివర్ల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం మోటకొండూరు మండల మహిళా అధ్యక్షురాలుగా బొడిగె శాంతమ్మ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పులి అలివేల ఎన్నిక



**మోటకొండూరు వెలుతురు మార్చి 23:**
సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం మోటకొండూరు మండల మహిళా అధ్యక్షురాలుగా బొడిగె శాంతమ్మ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా పులి అలివేల కు నియామక పత్రం అందజేయడం జరిగింది కమిటీ సమావేశంలో పాల్గొన్నవారు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల మల్లేష్ గౌడ్ ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు బత్తి నరేష్ గౌడ్ జిల్లా కార్యదర్శి పరకాల అంజయ్య గౌడ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు పంజాల విజయ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిమట్ల మాధవి గౌడ్ జిల్లా ఉపాధ్యక్షురాలు పంజాల సుమతి గౌడ్ పాల్గొనడం జరిగింది.

# సంగా రెడ్డి లో జరిగిన జై సంవిధాన్ సమావేశం: నిర్మల జగ్గా రెడ్డి



**వెలుతురు, సంగారెడ్డి , మార్చి 23:**
సంగారెడ్డి జిల్లా హెడ్ క్వార్టర్ లో ఆదివారం నాడు జిల్లా అధ్యక్షురాలు, మరియు టీజీ ఐ ఐ సి చైర్మన్, నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో జై భీమ్ జై బాపూ జై సంవిధాన్ సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశం లో పాల్గోన్న జహీరాబాద్, నారాయణ్ ఖేడ్, నియోజక వర్గాల కోఆర్డినేటర్, భారత్ జోడో యాత్రి, జూలూరి ధనలక్ష్మి ,సంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు మరియు టీజీ ఐ ఐ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి ,మాజీ మంత్రి చంద్రశేఖర్ మరియు పీసీసీ జనరల్ సెక్రటరీ, ఆంజనేయులు , స్టేట్ స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డీ , స్టేట్ ఫిషర్మేన్ చైర్మన్ మెట్టు సాయి , ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం %శ్రీశ్రీ %, మరియు జిల్లా నాయకులు పాల్గొనడం జరిగింది.

# అమర వీరుల ఆశయాల సాధనకు మనమంతా కృషి చేద్దాం

### *వాసవీ శ్రీ నిలయం లో భగత్ సింగ్ రాజ్ గురు, సుఖదేవ్ ల సంస్మరణ సభ.*

**ఎల్ బి నగర్ వెలుతురు మార్చి 23:**
అమర వీరుల ఆశయాల సాధనకు మనమంతా కృషి చేద్దాం వాసవీ శ్రీ నిలయం లో భగత్ సింగ్ రాజ్ గురు, సుఖదేవ్ ల సంస్మరణ సభ. జీవితంలో రెండు దానాలు గొప్పవి. 1.అన్నదానం. 2.రక్తదానం. మొదటిది సాటి మనిషి కడుపు నింపితే... రెండవది సాటి మనిషి ప్రాణాలు నిలబెడుతుంది. తలసేమియాతో బాధపడుతున్న చిన్నారుల






రక్త దాన శిబిరం ప్రారంభించిన డా మాదాల రవి

కోసం భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మార్చ్23, ఆదివారం రోజున (అమరవీరుల దినోత్సవం సందర్భంగా) వాసవీ శ్రీ నిలయం, చింతలకుంట , ఎల్ బి నగర్ లో రక్తదాన శిబిరం మరియు అమర వీరుల సంస్మరణ సభ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు గౌరవ అతిథిగా డా?? మాదాల రవి నటుడు, నిర్మాత మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, ముఖ్యఅతిథిగా ఉదయభాను నటి, వ్యాఖ్యాత, ప్రత్యేక అతిథిగా మాధవీలత, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్,సి.ఐ.డి హైదరాబాద్ విచేసినారు. రక్తదాన శిబిరంను డా?? మాదాల రవి ప్రారంభించినారు. ఈ సంధర్బంగా డా మాదాల రవి మాట్లాడుతూ రక్తదానం అనేది మనందరి కనీస బాధ్యత. ఆసుపత్రికి వెళ్ళే ప్రతి ఏడుగురిలో ఒకరికి రక్తం అవసరమవుతుంది. కొన్నిసార్లు రక్తం దొరక్క చాలా మంది మరణిస్తున్నారు. రక్తం మనకు ప్రకృతి ప్రసాదించిన అత్యంత విలువైన బహుమతి. రక్తదానం చేయడం అంటే ఓ మనిషికి జీవనదానం చేయడమే. మనం ఇచ్చే రక్తం ఆ రోజు కాకపోయిన మరో



రక్త దాన శిబిరం సందర్శించిన సినీ నటి ఉదయ భాను

రోజు ఎవరికో ఒకరికి ఉపయోగపడుతుంది అనీ అన్నారు. ఈ నాడు దేశ యువత భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల అమరత్వాన్ని తలచుకొని దేశం కోసం, సమైక్యత కోసం కృషి చేయాలని అన్నారు. వాసవీ శ్రీ నిలయంలో ఒకవైపు రక్త దాన శిబిరం మరో వైపు షహీద్ దివస్(అమర వీరుల సంస్మరణ సభ) నిర్వహించడం లో మాభూమి సంస్థ కృషిని అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో నటి ఉదయ భాను, అసిస్టెంట్



కమిషనర్ ఆఫ్ పోలీస్, సి.ఐ.డి మాధవీ లత అమర వీరుల ఆశయాల సాధనకు మనమంతా కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాభూమి సాహితీ సాంస్కృతిక చైతన్య వేదిక సభ్యులు నరసింహ ప్రసాద్, ఉదయశంకర్, నాగిరెడ్డి, కేశవ రావు, ఎన్ ఎస్ ఆర్ మూర్తి, శరణ్య, పద్మలత, అలివేలు మంగ, ఇంజమూరి రఘునందన్, శంకర్ పాల్గొన్నారు. రక్తదాన శిబిరంలో 100 మందికి పైగా స్వచ్ఛందంగా పోటీ పడి రక్తదానం చేయడం జరిగింది. వాసవీ శ్రీ నిలయం నివాసితులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిస్తాం

- **నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం.**
- **స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువకులు.**



**సంస్థాన్ నారాయణపురం వెలుతురు మార్చ్ 23:**
భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలని నేతాజీ యువజన సమాఖ్య వ్యవస్థాపక సభ్యులు రుద్ర రాములు, దేశిడి నరేందర్ రెడ్డిలు సూచించారు. గ్రామంలో నేతాజీ యువజన సమాఖ్యను స్థాపించి ఎన్నో స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలు నిర్వహించామని తిరిగి గ్రామ యువకులు నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్గొండ వారి సహకారంతో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని నేతాజీ యువజన సమాఖ్య వ్యవస్థాపక సభ్యులు ప్రారంభించారు. గ్రామానికి చెందిన 50 మందికి పైగా యువకులు ఈ రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువకులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు ప్రత్యేక గుర్తింపు కార్డును అందజేయనున్నారు. ఈ సందర్భంగా యువజన సమాఖ్య సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో రక్తదాన శిబిరం నిర్వహించి స్ఫూర్తిగా యువజన సంఘం పనిచేయాలని సూచించారు. గ్రామంలో ఇలాంటి ఎన్నో గొప్ప సామాజిక కార్యక్రమాలు నిర్వహించి అందరికీ ఆదర్శంగా ఉండాలని అన్నారు. అదేవిధంగా సాయంత్రం 7 గంటలకు మండల కేంద్రంలో కాగడాల ప్రదర్శన ర్యాలీని నిర్వహించడం అభినందించదగ్గ విషయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సమాఖ్య కన్వీనర్ పందుల కార్తీక్ గౌడ్, కో కన్వీనర్లు గంగాపురం సాయిగౌడ్, మొగుదాల ప్రదీప్ గౌడ్, చిలువేరు కుమారస్వామి చిలువేరు మల్లికార్జున్, సభ్యులు చిలువేరు సురేష్, చిలివేరు సంజీవ, నరేందర్, శేఖర్ వివిధ పార్టీలకు చెందిన నాయకులు బచ్చనగోని గాలయ్య, కురిమిద్దె శ్రీనివాస్,దుబ్బాక భాస్కర్, చిలువేరు అంజయ్య, ఉప్పల లింగస్వామి,కొన్రెడ్డి నరసింహ, కలకొండ సంజీవ, కొండూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధులు విప్లవ వీర కిశోరం షాహిద్ భగత్ సింగ్, రాజగురు,సుక్ దేవ్ లఆశయాలను కొనసాగించాలి

- **రక్తదాన శిబిరాన్ని ప్రారంబించిన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చి 23 :**
చౌటుప్పల కేంద్రం కందాల రంగారెడ్డి స్మారక భవనంలో భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ ల 94 వర్ధంతి సందర్భంగా డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ అతిపిన్న వయసులోనే దేశ స్వతంత్రం కోసం ఉరి తాళ్లను ఏగతాళి చేసిన మహనీయులని అన్నారు దేశభక్తి చిన్న వయసు నుండి పుణికపుచ్చుకొని పరాయి పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ప్రారంభించిన భగత్ సింగ్ అని కొనియాడారు ప్రాణ త్యాగాలను త్యాగం చేసి సాధించిన స్వాతంత్రంలో నేటికి కూడా అందరికీ ఉచిత విద్య వైద్యం అందించకపోవడం పాలకుల పరిపాలన కారణమని అన్నారు, సేవా రంగమైన రాజకీయాలను కూడా వ్యాపార రంగంగా మార్చి ప్రజలను మభ్యపెట్టి గద్దనెక్కుతున్నారని, ధరల పెరుగుదల,నిరుద్యోగం అవినీతి పెరుగుదల సమాజం ఎటువైపు వెళుతుందని అన్నారు విద్యార్థి యువత మహనీయుల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించాలని, రాజ్యాంగ ఫలాలను అందరికీ అందినప్పుడే నిజమైన స్వాతంత్రం అని అన్నారు ప్రభుత్వాల మార్పు కాదు ప్రజల జీవన విధానం మారాలని అన్నారు డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ పోరాటాలకే పరిమితం కాకుండా రక్తదాన శిబిరాలతో సేవా కార్యక్రమాలలో ముందంజలో ఉంటుందని అభినందించారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ విజయమోహన్, SI యాదగిరి గౌడ్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, ప్రజాసంఘాల నాయకులు గంగాదేవి సైదులు, రాగిరి కిష్టయ్య,గోషిక కరుణాకర్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖయ్యూం డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు బోదాసు నరేష్ గుడ్డేటి సుజిత్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్, తీగుళ్ల శ్రీనివాస్, నాయకులు గండని లక్ష్మీపతి, పల్లె శివకుమార్, రత్నం శ్రీకాంత్, నత్తి నరేష్,సామిడి నాగరాజు రెడ్డి, మానే కుమారస్వామి, బోయ పృధ్వీవనం విజయ్ కుమార్, జంగిలి మహేష్,బోయ నగేష్, జంగిలి సాయి,సుక్క శ్రీకాంత్,దోనూరి శ్రావణ్, సంతోష్, పాలమాకుల రాకేష్, చింతకింది సుందర్ తదితరులు పాల్గొన్నారు

# వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి బిజెపి




**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చి 23 :**
మండల భారతీయ జనతా పార్టీ విస్తృతస్థాయి సమావేశము ఎల్లగిరి గ్రామం రీక్కల సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్ నందు భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్ గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతు రాబోయే రోజులు మునుగోడులో బిజెపి జెండా ఎగరడం, స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన బిజెపి కార్యకర్తలు గెలవడం ఖాయం అని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఇప్పుడు ఉన్నటువంటి ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్నటువంటి మోసాలను ప్రజలకు వివరించడానికి 25 మార్చి నుండి గ్రామ గ్రామాల్లో బిజెపి కార్యకర్తలు తిరుగుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారంటీలు ప్రజలకు ఇవ్వకపోగా ఇంకా కుంటి సాకులు చెబుతూ ఈరోజు రేపు అనే విధంగా మభ్యపెడుతూ పూట గడుపుతున్నటువంటి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారు 6 గ్యారంటీల్లో ఆసరా పింఛన్లు 4000 ఇస్తారని చెప్పి 2500 ఇస్తున్నటువంటి వైనం అదేవిధంగా మహిళాలకు మహాలక్ష్మి పథకం 2500 రూ చదువుకునే బాల బాలికలకు స్కూటీలు ఇస్తా అన్న వ విషయం నిరుద్యోగులకు 4000 రూపాయల నిరుద్యోగ భృతి ,రైతు భరోసా ఇలాంటివి ఎన్నో పథకాలను ఇస్తా అని చెప్పి ఓట్లు వేయించుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న తర్వాత మాట మార్చి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని కుంటి సాకులు చెబుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఇలాంటి విషయాల్లో ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి బిజెపి కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గడుతు ప్రజలకు న్యాయం జరిగే విధంగా బిజెపి కార్యకర్తలు ఉండాలని తెలియజేశారు అదేవిధంగా ఆందోల్ మైసమ్మ జలసాధన సమితికి ఈ సమావేశంలో రైతులకు నీరు అందించే విషయంలో మైసమ్మ కత్వ నుండి ఏడు రోజులు 2013 నాడే పాదయాత్ర చేయగా ప్రభుత్వం మారి ఆ యొక్క లిఫ్ట్ ఇరిగేషన్ ఆగిపోవడం జరిగింది ఈ యొక్క జలసాధన సమితి కి పార్టీలకతీతంగా పని చేయడానికి భారతీయ జనతా పార్టీ ఎప్పుడైనా సిద్ధమని తెలియజేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఈ చట్టం ద్వారా ఆదాయంతో పాటుగా సమయం కూడా కలిసి రావడం, ఎలక్షన్స్ కి అయ్యే ఖర్చును కూడా తగ్గించుకోవడం జరుగుతుంది అనే విషయాన్ని ప్రజలకు వివరించాలని, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి గారి శత దినోత్సవాలు గ్రామ గ్రామాన నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దూడల బిక్షం, రమణ గోని శంకర్, కడారి కల్పన కంచర్ల గోవర్ధన్ రెడ్డి, పాలకూరల జంగయ్య గౌడ్, ఊడుగు యాదయ్య గౌడ్, కట్ట కృష్ణ, బత్తుల జంగయ్య గౌడ్, చినుకుని మల్లేష్, కంది లక్ష్మారెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కాయతి రమేష్ గౌడ్, దుర్గా కృష్ణ, భాతరాజు సత్యం, దిండు భాస్కర్ పబ్బు వంశీ, అల్మాస్పేట గౌతమ్, బాలగోని గోవర్ధన్, నామ నరేష్ నూనె మాధవి, రేవల్లి స్వప్న, పొట్టబతిని బాలరత్నం, ఆధార సత్తయ్య, కొయ్యడి స్వామి, చిలువేరు రమా శంకర్, మునుకుంట్ల వెంకటేశం, శ్రీనివాస్ చారి, ఫకీరు శ్రీనివాస్ రెడ్డి, గుర్రం రవీందర్ ఐలయ్య యాదవ్, సత్యనారాయణ, లగోని పాండు, శరత్ కొలను జనార్దన్ రెడ్డి, పెద్దిరెడ్డి అంజిరెడ్డి,ఇమ్మడిశ్వర, రఘురాం, ఇసుక సంజీవ తదితరులు పాల్గొన్నారు .

# ప్రజా సమస్యలను పరిష్కరించి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- ప్రజల గొంతుకయ్యి ఎందుకే సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్ర
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ
- రామన్నపేట నియోజకవర్గాన్ని పునరుద్ధరించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్
- రామన్నపేట ప్రజా సమస్యలపై ప్రారంభమైన పాదయాత్ర

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 23**

ప్రజా సమస్యలు పరిష్కరించి ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రామన్నపేట మండల సమగ్రాభివృద్ధి–ప్రజా సమస్యల పరిష్కారంకై మండల వ్యాప్తంగా ఆరు రోజుల పాటు చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర ప్రారంభ సభ కొమ్మాయిగూడెంలో జరిగింది. ప్రారంభ సభకు ముఖ్య అతిధిగా హాజరైన జాన్ వేస్లీ మాట్లాడుతూ గత సంవత్సర కాలం నుండి గ్రామాల్లో పంచాయతీ పాలకవర్గాలు లేక ప్రజా వ్యవస్థ అస్థవ్యస్తంగా మారిందని అన్నారు. ఎన్నికలు జరపకపోవడంతో గ్రామాలకు నిధులు రాక అభివృద్ధి కుంటు పడిందాన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ఒకే ఆర్థిక విధానాలను అనుసరిస్తున్నాయన్నారు.ఇటీవల పెట్టిన కేంద్ర,రాష్ట్ర బడ్జెట్ లో ప్రభుత్వ పథకాలకు నిధులు కేటాయించకుండా ఎలా అమలు చేస్తారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలిచ్చింది. కానీ అమలు చేయడంలో నిర్లక్ష్యంగా ఉందన్నారు. ఆరు గ్యారంటీలు పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. రామన్నపేట ప్రాంతంలో రైతులను నమ్మించి వందలాది ఎకరాలను కొనుగోలు చేసి ప్రజల



ప్రాణాలు తీసే కాలుష్య పరిశ్రమ ఏర్పాటు చేస్తామంటే సిపిఎం ఊరుకోదని అన్నారు.రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలకు పెంచి మెరుగైన వైద్య సౌకర్యం అందించాలని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ మండలంలో అనేక గ్రామాలకు రోడ్ల సౌకర్యం, బస్సు సౌకర్యం లేకపోవడం విచారకరం అన్నారు. దశబ్దాలు గడుస్తున్నా ధర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి కాలువలను పూర్తి చేసి నీరు అందివ్వక పోవడం ప్రభుత్వ చేతకాని తనానికి నిదర్శనం అన్నారు. కాంట్రాక్టర్లకు వర ప్రదాయనిగా మారింది తప్ప పూర్తి కావడం లేదన్నారు. గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించాకుంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరిచేదాకా పోరాటం ఆగదు. మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించే దాకా సిపిఎం పోరాటం ఆగదని సిపిఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ అన్నారు.గ్రామాల్లో నెలకొన్న సమస్యలని అధ్యయనం చేసి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడడమే ప్రజా చైతన్య పాదయాత్ర ముఖ్య ఉద్దేశం అన్నారు.రామన్నపేట గతంలో నియోజకవర్గ కేంద్రంగా, తాలూకాగా విలసిల్లి ఇప్పుడు అభివృద్ధికి ఆమడ దూరంగా ఉందన్నారు.ప్రస్తుతం జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనలో రామన్నపేటను మళ్ళీ నియోజకవర్గంగా పునః రుద్ధరించాలి అన్నారు. తరలిపోతున్న ప్రభుత్వ కార్యాలయాలను కాపాడాలని అన్నారు.పజా సమస్యలపై జరిగే పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని అన్నారు. అంబుజా సిమెంట్ ప్రతిపాధిత స్థలం గేటు ముందు రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ, పాదయాత్ర బృందంతో కలసి నిరసన తెలిపారు. రామన్నపేట మండల కేంద్రంలో భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య, బట్టుపల్లి అనురాధ,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, బూర్గు కృష్ణా రెడ్డి, పాదయాత్ర బృందం సభ్యులు జిల్లా జల్లెల పెంటయ్య,బొడ్డుపల్లి వెంకటేశం,బోయిని ఆనంద్,కందుల హనుమంతు,గన్నేబోయిన విజయభాస్కర్, వేముల సైదులు, గొరిగే సోములు,బోడిగే రజిత, మేడి గణేష్, కొమ్ము అంజమ్మ, శానగొండ రాము, జిల్లా కమిటీ వనం ఉపేందర్, బల్లురు అంజయ్య,మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరేళ్ళ నర్సింహా చారి, కల్లూరి నగేష్,మాజీ వైస్ యం పిపి నాగటి ఉపేందర్, శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు, పులి బిక్షం, మునికుంట్ల లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ్ అఫీషియల్స్ & ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) సిద్దిపేట జిల్లా కన్వీనర్ గా న్యాయవాది పల్లె.వంశీ కృష్ణ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు మార్చి 23:**

గౌడ్ అఫీషియల్స్ & ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) సిద్దిపేట జిల్లా కన్వీనర్ గా న్యాయవాది పల్లె.వంశీ కృష్ణ గౌడ్ గారిని నియమించినట్లు గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి.సాయన్న గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు,

రాజకీయాలకు అతీతంగా గౌడ్ కులంలోని ప్రభుత్వ, ప్రైవేటు, పోలీసు అధికారులు లాంటి అన్ని స్థాయిల్లోని అధికారులు మరియు డాక్టర్లు, లాయర్లు, అకౌంటెంట్ లు, ఆర్కిటెక్ట్ లు, జర్నలిస్టులు, ఇంజనీర్ల లాంటి ప్రొఫెషనల్ వ్యక్తులు అందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే సంస్థ నే "గోపా" అని అన్నారు, 1974 లో స్థాపించబడి 1975 లో రిజిస్టర్ అయి ( రి.నెం 625/1975) ఏర్పాటై ఐదు దశాబ్దాలుగా గౌడ్ విద్యార్థులు,ఉద్యోగుల అభ్యున్నతి లక్ష్యంగా "గోపా" పనిచేస్తుందని అన్నారు,

ప్రతి సంవత్సరం కార్తీక మాస వనభోజనాల పేరుతో "గోపా" సభ్యులందరినీ ఏకం చేసి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని,



ప్రతి సంవత్సరం విద్యార్థుల కోసం వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు ,నిరుద్యోగుల కోసం జాబ్ మేళా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు, ప్రస్తుతం అన్ని జిల్లాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నడుస్తుందని తెలిపారు, సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా మెంబర్షిప్ కార్యక్రమం బాధ్యతను పల్లె.వంశీ కృష్ణ గౌడ్ గారికి అప్పగిస్తున్నామని తెలిపారు,

ఈ సందర్భంగా పల్లె.వంశీ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన "గోపా" రాష్ట్ర అధ్యక్షులు బండి.సాయన్న గౌడ్ గారికి మరియు రాష్ట్ర కమిటీ కి ధన్యవాదాలు తెలిపారు, గౌడ్ ల అభ్యున్నతి కోసం, విద్య, ఉపాధి సామాజిక, ఆర్థిక రంగాల్లో గౌడ్ లు ముందుకి తీసుకువచ్చేందుకు ఏర్పడిన స్వచ్ఛంద సంస్థ నే "గోపా" అని తెలిపారు,

తాను "గోపా" సిద్దిపేట జిల్లా కన్వీనర్ గా, సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా గోపా సభ్యత్వాన్ని విజయవంతంగా పూర్తిచేస్తానని ,గోపా రాష్ట్ర శాఖ తీసుకొనే అన్ని కార్యక్రమాలు విజయవంతం అయ్యేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# చితికిన బతుకులకు చేయూతనిద్దాం

- పద్మశాలి యువజన సంఘం నాయకులు

**వెలుతురు నారాయణఖేడ్ మార్చ్ 23 :**

నారాయణఖేడ్ మండల పరిధిలోని హనుమంతరావుపేట గ్రామంలోని పద్మశాలీలు గతంలో చేతినిండా పనితో చేనేత కార్మికులు ఒక వెలుగు వెలిగి ప్రస్తుతం పనులు లేక బ్రతుకు జీవుడా అంటూ జీవం కొనసాగిస్తున్నరు. శ్రీ భక్త మార్కండేయ చేనేత సహకార సంఘం దీనస్థితిని తెలుసుకున్న యువజన సంఘం నాయకులు ఆదివారం గ్రామంలో పర్యటించి సహకార సంఘం డైరెక్టర్లతో చేనేత కార్మికులతో మాట్లాడి వారి





సమస్యలను తెలుసుకున్నారు. ఇట్టి సమస్యల్ని అధికారుల ప్రజాప్రతిని దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారంలో తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. గతంలో వెలుగు వెలిగిన పద్మశాలీలు పనులు లేక వలస వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. సంఘాన్ని తిరిగి ప్రారంభించి వాళ్ల జీవితంలో వెలుగులు నింపడానికి యువకులు నడుం కట్టారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పద్మశాలి యువజన సంఘం ఉపాధ్యక్షులు బాయిని శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ సోమసిద్దు, యువజనసంఘం ప్రధాన కార్యదర్శి గోస్కె శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్,సాయిలు, నారాయణ,మాటూరి సాయిలు, పల్లె ఆగమయ్య, పిష్కే అంజయ్య, ఈగ విట్టల్, చందుబట్ల అంబదాస్, వగ్గు సాయన్న, అర్కల కిష్టయ్య, గంగుల వెంకటేశం, చందుపట్ల హరి, ఇప్ప సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం చొరవ తీసుకోవాలి..

**-నారాయణ, సంఘం డైరెక్టర్**



శ్రీ భక్త మార్కండేయ చేనేత సహకార సంఘాన్ని తిరిగి ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని, స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఎంపీ సురేష్ షెట్కర్ లు సంఘానికి కావాల్సిన ముడి సరుకులను, సంఘంపై ఉన్న అప్పును మాఫీ చేసి కొత్తగా 20 లక్షల రూపాయల లోన్ సాంక్షన్ చేస్తే సంఘం తిరిగి పూర్వ వైభవం దిశగా ప్రయాణిస్తుంది..

### సంఘాన్ని తిరిగి ప్రారంభించి మా బతుకులు బాగు చేయండి.

**-సాయిలు, చేనేత కార్మికుడు**



శిథిలావస్థకు చేరుకున్న చేనేత సహకార సంఘాన్ని తిరిగి ప్రారంభించి మా బతుకులకు ఆర్థిక పరిపుష్టతను చేకూర్చాలని కోరుతున్నాము. పనిచేయడానికి చేనేత కార్మికుల సిద్ధంగా ఉన్నప్పటికీ ముడి సరుకులు లేక సంఘం కుంటు బడింది..

### అంత్యోదయ కార్డులు,చేనేత పెన్షన్లు ఇప్పించండి...

**- మాటూరి సాయిలు, సంఘం నాయకులు**



చేనేత కార్మికులకు అంత్యోదయ కార్డులు,చేనేత పెన్షన్లు ఇప్పిస్తే ఆర్థికంగా కుదురుకునే అవకాశం ఉంటుంది. ఉపాధి లేక ఎందరో కార్మికులు ఇక్కడి నుంచి వలస వెళ్తున్నారు. ఉపాధి కల్పిస్తే పద్మశాలీలు, చేనేత కుటుంబాలు ఆర్థికంగా బలపడతాయి.

# వర్గీకరణ విజేత మందకృష్ణ మాదిగ కు పాలాభిషేకం

**జహీరాబాద్ వెలుతురు మార్చి 23:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి ఉల్లాస్ మాదిగ ఆధ్వర్యంలోఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించిన నేపథ్యంలో జహీరాబాద్ మండలం ఖాసీంపూర్ గ్రామంలో అంబేద్కర్ పూలమాలలు వేసి డప్పులతో ర్యాలీ గ గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద ఉద్యమ నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ శ్రేణులు బాణాసంచా పేల్చి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ మాట్లాడుతూ.. మూడు దశాబ్దాల ఉద్యమ ప్రస్థానంలో మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేసి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించడం హర్షనీయమన్నారు. ముప్పై ఏళ్లుగా ఉద్యమాన్ని నడిపిన అలిసిపోని నాయకుడు మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో ఆయన చెప్పిన మాటను శాసనంగా భావించి నిర్విరామంగా పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల కార్యకర్తలందరికీ అభినందనలు తెలియజేశారు. దండోరా ఉద్యమం ఒక చారిత్రాత్మక విజయాన్ని సాధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల అధ్యక్షులు టింకు మాదిగ, సుకుమార్ మాదిగ జహీరాబాద్ మండల ప్రధాన కార్యదర్శి, పవన్, పక్షిరాజు, లాజర్, శ్రీనివాస్, రవి, దిలీప్,విజయమ్మ, నాగమ్మ, శకుంతలమ్మ, లలితమ్మ, చంద్రమ్మ రామప్ప, శ్రీకాంత్, నాగరాజ్, నర్సింలు అనిల్, చంటి, రాజు,శ్రీ నివాస్, సునీల్, ప్రభాకర్, సుధాకర్, నర్సింలు, మోజేష్ అశోక్, రవి, గోపాల్, సీమోన్ మాదిగలు పాల్గొన్నారు



# జర్నలిస్టులకు మంత్రి పొంగులేటి హామీ..

- పది ఎకరాలకు సంబంధించి న్యాయం చేస్తా.
- ప్రెస్ క్లబ్ కు స్థలం మంజూరు చేయాలని కలెక్టర్ కు ఆదేశాలు ఇచ్చిన పొంగులేటి.
- మంత్రిని కలిసిన టీయుడబ్ల్యూజే, ఐజేయూ నేతలు.



**భద్రాద్రి కొత్తగూడెం వెలుతురు మార్చి 23:**

జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపు పై టి యు డబ్ల్యు జే (ఐ జే యు) ఆధ్వర్యంలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఆదివారం నాడు కొత్తగూడెం పర్యటనలో భాగంగా కొత్తగూడెం క్లబ్ కు వచ్చిన మంత్రి పొంగులేటిని టి యు డబ్ల్యు జే (ఐజేయు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నాయకులు జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏర్పుల సుధాకర్, జాయింట్ సెక్రటరీ ఎర్ర ఈశ్వర్, సీనియర్ జర్నలిస్టు (వెలుగు )పోతు రాజేందర్, సుజాతనగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహేష్ కలిశారు. జర్నలిస్టులకు కేటాయించిన పది ఎకరాల భూమికి సంబంధించి ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జర్నలిస్టుల స్థలాలకు సంబంధించి గజానికి 250 రూపాయల చొప్పున ధర నిర్ణయించి అందించాలని ముఖ్యమంత్రికి సిఫారసు విషయాన్ని ఐజేయు నాయకులు గుర్తు చేయడం జరిగింది. అట్టి విషయంపై ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం చేస్తామన్నారు.. అదేవిధంగా కొత్తగూడెం ప్రెస్ క్లబ్ కు సంబంధించి వెంటనే స్థలాన్ని మంజూరు చేస్తానని హామీ ఇస్తూనే పక్కనే ఉన్న కలెక్టర్ జితేష్ వి పాటిల్ గారికి ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు స్టాండ్ ను మార్చాలని మంత్రి కలిసిన ఎమ్మెల్యే వీరేశం



**వెలుతురు,హైదరాబాద్ బ్యూరో, మార్చి 23:**

నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రమైన నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ప్రజా అవసరాల నిమిత్తం నకిరేకల్ పోలీసు స్టేషన్ ప్రస్తుతం ఉన్న బస్టాండ్ లోకి అక్కడ ఉన్న బస్టాండ్ ని నకిరేకల్ మెయిన్ సెంటర్ నందు ఉన్న పోలీసు స్టేషన్ ప్రాంతానికి తరలించి అభివృద్ధి చేయుటకు అవసరమయ్యే నిధులు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి విజ్ఞప్తి చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తో పాటు ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందల సామెల్ లు కూడా ఉన్నారు, నకిరేకల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కి సహకారం అందించాలని ఎమ్మెల్యే వీరేశం ఈ సందర్భంగా మంత్రి ప్రభాకర్ ను కోరారు, అలాగే ఇదే సందర్భంలో ఎమ్మెల్యే లు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందల సామెల్ లు తమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు సైతం నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు, అలాగే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టడం తో పాటుగా నియోజకవర్గంలో పార్టీ నీ బలోపేతం చేసేందుకు కృషి చేయాలని మంత్రి ప్రభాకర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే లను కోరారు.

# నందిగామ మదీనా మసీద్‌లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్



**పటాన్‌చెరు వెలుతురు మార్చి 23:**

హిందూ ముస్లిం సోదరభావానికి ప్రతీకగా నిలిచే పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని, పటాన్‌చెరు మండలం నందిగామ గ్రామంలోని మదీనా మసీద్‌లో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోరె మియా గారి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాట శ్రీనివాస్ గౌడ్ ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస దీక్షలు విరమించి, వారికి స్వయంగా భోజనం వడ్డించారు. రంజాన్ నెల ప్రేమ, సహనం, సమానత్వానికి ప్రతీకగా నిలుస్తుందని, ఈ పవిత్ర సందర్భాన్ని సామాజిక ఐక్యతకు దోహదపడేలా ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.



# సీపీఎం ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94 వ వర్ధంతి సభ

- **మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటమే భగత్ సింగ్ కు ఇచ్చే నిజమైన నివాళి...**
- **జాతీయోద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దాం...**
- **భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజలు కార్మికులు పోరాటాల్లోకి రావాలి...**
- **సిపిఎం ఏరియా కార్యదర్శి రాంచందర్...**





**జహీరాబాద్ వెలుతురు మార్చి 23:**
భారత స్వాతంత్ర సమరయోధుల్లోనూ విప్లవ సోషలిస్టులోనూ అగ్రశ్రేణికి చెందిన వారిలో భగత్ సింగ్ ఒకరు, భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలనీ, మతోన్మాదాన్ని వ్యతిరేకంగా పోరాటమే భగత్ సిగ్ కు నిజమైన నివాళి అని ఆ రకంగా పోరాడాలని సీపీఎం జహీరాబాద్ ఏరియా కార్యదర్శి బి. రాంచందర్ పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో సిపిఎం ఏరియా బి. రాంచందర్ మాట్లాడుతూ నేడు ప్రభుత్వాలు అవలంబిస్తున్న, ప్రజలను విడగొట్టి పాలిస్తున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు, భగత్ సింగ్ ఆశయాలను జాతీయ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లేందుకు సిపిఎం ఉద్యమిస్తుందని భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో భవిష్యత్తులో ప్రజలు కూడా ఉద్యమాలు పోరాటాలకు రావాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో సీపీఎం భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు పోరాటాలను నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్. మహిపాల్, సలీమొద్దీన్, రాజేష్, తిరుపతి తదితరులున్నారు.

# జైలు పక్షిలా పోసాని... పాపం.. పట్టించుకొనేవారేరి



**కడప, మార్చి 23, వెలుతురు:**
పోసాని కృష్ణమురళీ జైళ్లు పట్టుకు తిరుగుతున్నారు. ఒకచోట కస్టడీ అయిపోగానే మరోచోటకు వెళుతూ రాష్ట్రంలోని అన్ని జైళ్లను చుట్టేస్తున్నారు. సినిమా రంగంలో అత్యంత గౌరవ, మర్యాదలు అందుకున్న వ్యక్తికి ఇలా జరగాలని ఎవరూ కోరుకోరు.. కానీ ఆయన ప్రవర్తన, మాటలే ఆయన ప్రస్తుతం అనుభవిస్తున్న జీవితానికి కారణం అని అంతా అంటున్నారు. అయితే.. ఇదే పోసాని ఎవరి కోసం అయితే నోటికి వచ్చినట్లు మాట్లాడారో.. అదే నాయకుడు కనీసం పోసాని గురించి మాట్లాడడం లేదు. ఆయన్ను పలకరించేందుకు సైతం ప్రయత్నించలేదు. ఏ వైసీపీ కోసం అయితే కష్టపడ్డారో, ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నారో.. అదే వైసీపీ పోసాని గురించి పెద్దగా పట్టించుకున్నట్లు కనిపించడం లేదు. మొదట్లో.. వైసీపీలోని కొంత మంది నేతలు.. ముఖ్యంగా పొన్నవోలు సుధాకర్ రెడ్డి ప్రయత్నాలు చేసారు. కానీ..ఇప్పుడు మాత్రం ఎవరూ స్పందించడం లేదు.కూటమి పార్టీలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అందరికీ మాటలు హద్దులు దాటాయి. వాళ్ల స్థాయిని, స్థానాన్ని మరిచిపోయి? పార్టీల రొచ్చులో దొర్లారు. అలాంటి వారిలో పోసానికి కూడా పెద్ద గజమాలే వేయాలి అంటున్నారు కూటమి మద్ధతుదారులు. పోసాని కంటే ముందు మరింత పెద్ద సత్కారం చేయాల్సి వస్తే.. బోరుగడ్డ అనిల్ కుమార్ అనే వ్యక్తికి చేయాల్సి ఉంటుంది. అతని నోటికి అయితే పచ్చి బూతులే వస్తుంటాయి. ఆయా వీడియోలు ఇప్పటికీ.. సోషల్ మీడియాలో అందుబాటులోనే ఉన్నాయి. కాగా.. అతని పరిస్థితీ పోసాని లాగానే రాష్ట్రంలోని జైళ్లకు రిమాండ్ మీద సందర్శించుకుని వస్తున్నాడు. వీరిద్దరి విషయంలో వైసీపీ డైరెక్టుగా సపోర్టు చేయకపోవడాన్ని చాలా మంది ప్రశ్నిస్తున్నారు.వాస్తవానికి వైసీపీ అధినేతకు ఓదార్పులు బాగా కలిసి వస్తాయంటున్నారు కూటమి నేతలు.. ఆయన తొలినాళ్ల నుంచి ఓదార్పులతోనే పార్టీని నెట్టుకు వస్తున్నారు. అలా.. టీడీపీ కేంద్ర కార్యాలయం మీద దాడి కేసులో అరెస్టు అయిన వల్లభనేని వంశీ, ఎలక్షన్ సమయంలో ఈవీఎం మెషిన్ పగులగొట్టిన కేసులో పిన్నెల్లి రామకృష్ణా రెడ్డితో సహా వివిధ కేసుల్లో జైలుకు వెళ్లిన నందిగం సురేష్ వంటి వారిని జగన్ స్వయంగా పలకరించారు. మిగతా వారికి వైసీపీ కేడర్, జిల్లా స్థాయి పార్టీ నాయకులు అండగా నిలుస్తున్నారు. కానీ.. పోసాని, బోరుగడ్డకు మాత్రం ఎవరూ మద్ధతు నిలవడం లేదు. అంటే.. ఎవరైనా దిగజారు డు మాటలు మాట్లాడితే.. వారిని అవసరాలకు వాడుకుంటారు కానీ, ఆపదలో ఆదుకోరు అనే విషయం వీరిని చూసైనా తెలుసుకోవా లంటున్నారు.పోసాని కృష్ణమురళి సినిమా పరిశ్రమలో గుర్తింపు స్థాయి రచయిత, నటుడిగానే ఉన్నారు. ఆయనను పట్టించుకోని వైసీపీ నాయకులు.. వివాదాస్పద సినిమాల దర్శకుడు రామ్ గోపాల్ వర్మ విషయంలో మాత్రం హడావిడి చేశారు. ఒంగోలు పోలీసు స్టేషన్ లో విచారణకు హాజరైన ఆర్జీవీ కి స్వాగతం పలికే దగ్గర నుంచి తిరిగి ఆయన్ను విచారణ అనంతరం విడిచిపెట్టే వరకు దగ్గరుండి వైసీపీ నాయకులు చూసుకున్నారు. అంత మాత్రం గౌరవం కూడా పోసానికి దక్కలేదు.అయితే.. స్టార్టింగ్ లో గట్టిగానే నిలబడిన పోసాని.. ఆ తర్వాత మాత్రం తన మాటల వెనుక అసలు కారణాల్ని వెల్లడించారు. తొలుత వైసీపీ సకల శాఖ మంత్రి సజ్జల రామాకృష్ణ రెడ్డి డైరెక్షన్ లోనే తాను మాటల్ని తూలానని ఒప్పుకున్నారు. ఆ తర్వాత వైసీపీకి చెందిన ఓ పత్రికకు సంబంధించిన వ్యక్తులు అందిం చిన స్క్రిప్ట్ కారణంగానే మాట్లాడాను అంటూ ఉన్నది ఉన్నట్లు చెప్పేసారు. దాంతో? వైసీపీ కార్నర్ కావాల్సిన పరిస్థితులు తలెత్తాయి. దాంతో.. అతనికి సపోర్టు చేసి మరీ ఇరుకున పడడం ఎందుకులే అనుకుని.. వైసీపీ క్యాడర్ సైలెంట్ అయ్యింది అంటున్నారు.

# దేశంలో భారీగా పెరుగుతున్న కోటీశ్వరులు

**ముంబై, మార్చి 23, వెలుతురు:**
ఇప్పటి వరకు, మన దేశంలో 9 కోట్లకు పైగా ప్రజలు 2024-25 ఆర్థిక సంవత్సరానికి (ఈజ25) ఆదాయ పన్ను రిటర్న్‌లుసమర్పించారు. 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్' విడుదల చేసిన తాజా డేటా ప్రకారం, నమోదిత ఆదాయపన్ను చెల్లింపుదార్లలో కేవలం 65 శాతం మంది మాత్రమే రిటర్న్‌లు దాఖలు చేశారు. 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్' రిపోర్ట్ ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2024-25) మార్చి 16, 2025 వరకు దాఖలైన ఐటీఆర్‌లలో, దాదాపు ఐదు లక్షలకు మంది పన్ను చెల్లింపుదారులు రూ. 1 కోటి కంటే ఎక్కువ ఆదాయం ఉన్నట్లు ప్రకటించారు. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే, 4.69 లక్షల మంది వార్షిక ఆదాయం రూ. 1 కోటి దాటింది. అంటే, భారతదేశంలో ప్రస్తుతం ఉన్న కోటీశ్వరుల సంఖ్య 4.69 లక్షలు. ప్రస్తుతం, భారతదేశ జనాభా దాదాపు 144 కోట్లు. వీరిలో.. దాదాపు 14 కోట్ల మంది రిజిస్టర్డ్ టాక్స్‌పేయర్స్ ఉన్నారు. అంటే, మొత్తం జనాభాలో రిజిస్టర్డ్ టాక్స్‌పేయర్స్ సంఖ్య 10 శాతం కన్నా తక్కువే. ఈ లెక్క ఇక్కడితోనే అయిపోలేదు. ఈ 14 కోట్ల రిజిస్టర్డ్ టాక్స్ పేయర్స్‌లో కూడా, రూ. 1 కోటి ఆదాయం దాటిన వాళ్లు (కోటీశ్వరులు) 5 లక్షల మంది కూడా లేరు. ఇది ఆశ్చర్యపరిచే విషయమే. 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్' సమాచారం ప్రకారం.. 3.89 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు రూ. 1 కోటి నుంచి రూ. 5 కోట్ల మధ్య వార్షిక ఆదాయాన్ని ప్రకటించారు. 36,274 మంది టాక్స్ పేయర్లు రూ. 5 కోట్ల నుంచి రూ. 10 కోట్ల మధ్య వార్షిక ఆదాయం ఉన్నట్లు నివేదించారు. 43,004 మంది రూ. 10 కోట్లకు పైగా వార్షిక ఆదాయం ఉన్నట్లు వెల్లడించారు. దీంతో, ఈ ఆర్థిక సంవత్సరంలో అధిక ఆదాయంగల పన్ను చెల్లింపుదారుల సంఖ్య (రూ. 1 కోటి కంటే ఎక్కువ ఆదాయం ఉన్న వాళ్లు) 4,68,658కి చేరుకుంది. ఆలస్య రుసుముతో కలిపి ఆదాయ పన్ను రిటర్నులను దాఖలు చేయడానికి చివరి తేదీ మార్చి 31, 2025. ఈ గడువుకు ఇంకా కొన్ని రోజుల సమయం ఉంది కాబట్టి, ఈ గణాంకాలు పెరుగుతాయని భావిస్తున్నారు. 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్' లెక్కల ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఇప్పటి వరకు 9.11 కోట్లకు పైగా ప్రజలు ఎఖీలు దాఖలు చేశారు. భారతదేశంలో మొత్తం నమోదిత పన్ను చెల్లింపుదారుల సంఖ్య 13.96 కోట్లు. అంటే దాదాపు 65 శాతం మంది మాత్రమే రిటర్న్‌లను దాఖలు చేశారని అర్థం. ఎఖీ ఫైల్ చేసిన వాళ్లలో దాదాపు 8.56 కోట్ల మంది ఆ రిటర్న్‌లను ఈ-వెరిఫై చేశారు. ఆదాయ పన్ను విభాగం ఇప్పటి వరకు రూ. 3.92 లక్షల కోట్లను రిఫండ్ చేసింది.రాష్ట్రాల వారీగా...: మహారాష్ట్రలో అత్యధికంగా 1.38 కోట్ల రిటర్నులు దాఖలయ్యాయి. ఉత్తరప్రదేశ్‌లో 90.68 లక్షల రిటర్న్‌లు దాఖలు కాగా, గుజరాత్‌లో 87.90 లక్షల రిటర్న్‌లు దాఖలయ్యాయి. ఢిల్లీలో 44.45 లక్షల మంది ఐటీఆర్‌లు సమర్పించారు. ఆంధ్రప్రదేశ్‌లో 30.76 లక్షల మంది, పంజాబ్‌లో 43.79 లక్షల రిటర్న్‌లు దాఖలు చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 1, 2024 నుంచి మార్చి 16, 2025 మధ్యకాలంలో ప్రత్యక్ష పన్ను వసూళ్లు గత ఆర్థిక సంవత్సరం (ఈజ24) ఇదే కాలంతో పోలిస్తే 16.2 శాతం పెరిగి రూ. 25.86 లక్షల కోట్లకు చేరుకున్నాయని ఆదాయ పన్ను విభాగం గతంలో ప్రకటించింది.

# శాలివాహనుడి చక్రవర్తి చరిత్ర




శాత వాహన వంశానికి చెందిన ఇతను మౌర్య సామ్రాజ్యం లో సామంత రాజుగా ఉండి,మౌర్య సామ్రాజ్యం పతనానంతరం, స్వతంత్ర రాజుగా ప్రకటించుకొని శాతవాహన వంశానికి ఆద్యుడైనాడు,ఇతని తరువాత వీరు కుమారుడు సిముఖుడు పట్టాభిశక్తుడైనాడు,సిముఖుడు గొప్ప పరక్రమ వంతుడు,ఇతను తన రాజ్యన్ని విస్తరించాడు,వీరి వంశంలోని 23వ. రాజే గౌతమి పుత్రశాతకర్ణి(శాలివాహనుడు) శాలివాహనుడు తన తల్లి బాలాశ్రీ గౌతమి ద్వారా రాజనీతిని,యుద్ధ మెలుకవలు నేర్చుకున్నాడు,తన తల్లినే గురువు గా భావించాడు,అందుకు తన పేరు ముందు తన తల్లి గౌతమి పేరును పెట్టుకొని,గౌతమి పుత్ర శాతకర్ణిగా ప్రసిద్ధి పొందాడు,ఈ గౌతమి పుత్ర శాతకర్ణే శాలివాహనుడిగా కీర్తి గడించాడు.

శాలివాహనుడు కుమ్మర కులంలో పుట్టిన ఆణిముత్యం.కుమ్మరి సింహం. అఖండ భారతదేశాన్ని కశ్మీరం నుండి కన్యాకుమారివరకు ,ఆటక్ నుండి కటక్ వరకు ,అరేబియా సముద్రం,బంగాళాఖాతం,హిందూమహా సముద్రం ఈ మూడు సమముద్రాలలో తన అశ్వానికి నీరుతాగించి(త్రిసముద్రపిత్తోయవాహన తన అశ్వములు తో మూడు సముద్రాలలో నీరు తాగిన వాడు) ఈ మూడు సముద్రాల మద్యన ఉన్న అన్ని దేశాలను జయించి అఖండ భారతావనిని ఏలిన తొలి తెలుగు చక్రవర్తి.తన రాజ్యంలోని ప్రజలకు సుసంపన్నమైన పరిపాలన అందించిన గొప్ప పరిపాలనా దక్షుడు.అంతకు ముందు విక్రమాదిత్య శకంగా బాసిలుతున్న తరుణంలో,విక్రమాదిత్యున్ని ఓడించి, అఖండ భారత వనికి పట్టాభిశక్తుడైనాడు.పట్టాభి శక్తుడైన కాలమానం అణుగూణంగా,శాలివాహన శకం( శకం అనగా కాలమానం,అని అర్దం)ఆరంభమైంది.ఈ విధంగా శాలివాహన నవ శకానికి నాంది పలికిన నవ శక సృష్టికారకుడు.ఈ శకాన్నే భారత ప్రభుత్వం 1957 సంవత్సరంలో ఆధికారిక క్యాలెండర్ గా గెజిట్లో పొందుపరిచింది.(కొన్ని శాసనాలను అనుసరించి సామన్య శకం 13వ శతాబ్దంలోనే,శాలివాహన వర్షే అని వ్రాయబడి ఉంది.అంటె నాటి కాలం నుండే శాలివాహనుని శకంగా వర్ధిల్లింది అనితెలుస్తుంది. నాటి నుండి శాలివాహన శకం హైందవ సంప్రదాయంలో భాగమైంది.నేడు భారతీయ సంస్కృతి సంప్రదాయాలలో, భరత ఖండంలో జన్మించిన ప్రతి మానవుని ఆయుష్షు, అతని భవిష్యత్తు అంత, అతడు జన్మించిన నక్షత్రం తోలెక్క కడతారు. దీనినే జ్యోతిశ్యశాస్త్రం అంటారు.ఈ జ్యోతిషశాస్త్రం ద్వారానే పంచాంగము, ( తిధి,వార,నక్షత్ర, యోగ,కరణం,ఈ ఐదింటిని కలిపేదే పంచాగం.ఈ పంచాగమే లేకుంటే మనవ నాగరికత లేదు,మానవ జీవనానికి కాలమానమే లేదు ఈ పంచాంగానికి సృష్టి కర్త శాలివాహనుడే అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ పంచాగం అనుసరించే, దైవాలకు సంభందించిన, యజ్ఞయాగాదులు లో,హెూమలలో,అన్ని దైవిక కార్యక్రమాలలో,సమస్త మానవ సమాజం జరుపుకొనే పెళ్ళి,పేరాంటలలో,అన్ని శుభకార్యాలలో,హైందవ వేదాలను అనుసరించి,దైవ సంకల్పం చెపుతారు.అట్టి సంకల్పంలో,శాలివాహునుడు పట్టాభి శక్తుడైన కాలమానం ప్రకారం ఆయన జన్మించిన తిధి,వార,నక్షత్ర, యోగ,కరణల ప్రకారం,శాలివాహన శకే అనే సంకల్పంతో ప్రతి శుకార్యన్ని ఆరంభిస్తారు.ఆవిధంగా శాలివాహన శకం ప్రకారం ,మన కాలమానం (చైత్రమాసం) ఉగాది తో ఆరంభమవుతుంది.దీని ప్రకారంగా మనం శాలివాహన శకం ఆధారంగా ఇప్పుడు 1946 సంవత్సరంలో ఉన్నాము,ఈ 2025 ఉగాదికి 1947 వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్నాము.ఇది ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ప్రకారంగా 2025 సంతవత్సరానికి 70 సంవత్సరాల వెనుక మన బారత హిందూ క్యాలెండర్ ఉంటుంది.భారత ప్రభుత్వం శాలివాహునుడి పట్టాభి శేకాన్ని అనుసరించి, భారతదేశ ప్రభుత్వ క్యాలెండర్ ని రూపోందిచింది. అంటే శాలివాహనుడు ఎంతటి గొప్ప చారిత్రాత్మక పురుషుడు గా గుర్తించిందో అన్న విషయం మనం తెలుసుకోవాలి.ఈ సమాజానికి తెలియ జేయాలి,ఆ మహాపురుషుడు మా కుమ్మర ముద్దుబిడ్డ అని ఈ ప్రపంచానికి తెలియ జేయాలి.మన కుమ్మర సమాజానికే కాదు, భారతదేశ సంస్కృతి సంప్రదాయాలలో, ప్రతి మానవుని జీవన విధానంలో శాలివాహన చక్రవర్తి మమేకమై ఉన్నాడు అని తెలియ చేయాలి.అలా తెలియచేయాలి అంటె, మన కుమ్మర మహనీయుడి జయంతిని ఘనంగా నిర్వహించాలి.భావితరాలకు మన శాలివాహునుని వీర గాథలను, వారి గోప్ప చరిత్రను తెలియవజేసే విధంగా స్ఫూర్తిని అందించాలి.

శాలివాహన చక్రవర్తి శత్రువుల గుండెల్లో సింహ స్వప్నంగా మెదలిన గొప్ప పోరాట యోధుడు.ప్రథమంధ్ర మహా పాలకుడుగా పేరు గడించిన మహా పరాక్రమ వంతుడు,ఇంతటి గొప్ప మహా రాజు మన కులంలో పుట్టడం మన అదృష్టం. ఇంతటి గొప్ప చరిత్ర కలిగిన శాలివాహన చక్రవర్తి(శాలివాహనుడు) గురించి నాకు తెలిసిన చరిత్ర. శాలి వాహన చక్రవర్తి భారతదేశం లో రాజుగా తన సామ్రాజ్యాన్ని విస్తరించే పనిలో తెలంగాణ లో కోటి లింగాల ప్రదేశం. ఆంధ్ర లో అమరావతి కేంద్రంగా పాలించిన గౌతమీ పుత్ర శాతకర్ణి పట్టాభిషిక్తుడైన నాటి నుంచీ శాలివాహన శకం ప్రారంభం అయింది. అలా ఇప్పటికి 1946 ఏళ్లు గడిచి 1947 లోకి (2025ఈ ఉగాది నుండి)అడుగు పెట్ట బోతున్నాము.ఇది భారత ప్రభుత్వం అధికారిక క్యాలెండర్.మానవజాతి చరిత్రలో కాలమానాలను చరిత్ర ప్రసిద్ధులైన వారి పేరుతో వాడుట పరిపాటి. వీటిలో ప్రముఖంగా వాడబడుతున్న క్రీస్తు శకం ఒకటిగాక,భారతదేశంలో ప్రామాణికమైనది శాలివాహనశకం. ఇది హిందూ కాలమానం, భారతజాతీయ కాలమానం.కంబోడియా బౌద్ధ కాలమానంగా వాడబడుతున్నది. ఇది శాతవాహనులలో ప్రముఖుడైన హాలశాతవాహనుని రాజ్యకాలం లో శకనులపై విజయం సాధించిన సంవత్సరం నుండి ప్రారంభమైనది. ఇది క్రీ.శ 78 లో ప్రారంభమైంది.(క్రిస్తు శకం అనేది ఒక మతానికి సంభందించినదిగా సూచిస్తుంది) %ళ1ర% దీనికి ముందు విక్రమశకం క్రీ పూ 56 నుండి వాడుకలో వుండేది.

శాలివాహన సంప్రదాయము ఇది అచ్చముగా చారిత్రకమే.శాలివాహనుడు బ్రాహ్మ ముర్తములో కుమ్మరి కన్యకు దైవబలం తో జన్మించి, కుమ్మరుల కందరకును నాయకుడై, వారి సహాయమున ఆకాలమున రాజైన విక్రమార్కుని జయించి,ఆరాజ్యమున వశపరచుకొని, రాజ్యమును పాలించి తన పేర శకమును నెలకొల్పెను. ఆ శకమునకే శాలివాహన శకము అను పేరు ఇది.

గౌతమీపుత్ర శాతకర్ణి (లేక శాలివాహనుడు) (క్రీ.పూ. 78-102) శాతవాహన రాజులలో 23వ వాడు. అతని తండ్రి శాతకర్ణి తరువాత రాజయ్యెను.శాతవాహన రాజులందరిలోకి గొప్పవాడిగా పేరొందాడు. అతడి తండ్రి శాతవాహనుడు అశ్వమేధ యాగం చేసి రాజ్యాన్ని విస్తరించెను. అతని తరువాత శాలివాహనుడు రాజయ్యెను. అప్పటికి రాజ్యమైతే విస్తరించబడ్డది కానీ శత్రుదేశాలనుండి ప్రత్యేకంగా శకులు, యవనుల వల్ల రాజ్యానికి ముప్పు కలిగే అవకాశం ఉండినది. శాలివాహనుడు శకులను, యవనులను, పహ్లావులను ఓడించి రాజ్యానికి పూర్వవైభవం తెచ్చాడు.

శాలివాహనుడు భారత దేశాన్నంతా పరిపాలించిన తెలుగు చక్రవర్తి.భారతీయ పంచాంగం(క్యాలండరు) శాలివాహనుని పేరు మీదే ఈనాటికీ చలామణీ అవుతోంది.

ఈయన నహపాణున్ని ఓడించి పెద్ద మొత్తములో లభ్యమవుతున్న జోగల్తంబి నాణకశాల వర్గానికి చెందిన క్షహరత నాణేలపై తిరిగి ముద్రింపజేశాడు.

నాసిక్ లో లభ్యమైన అరుదైన గౌతమీపుత్ర శాతకర్ణి నాణెంనాసిక్ ప్రశస్తి గౌతమీపుత్ర శాతకర్ణిని అప్రాంత, అనూప, సౌరాష్ట్ర, కుకుర, అకార మరియు అవంతి ప్రాంతాల పాలకునిగా పేర్కొన్నది. ఈ ప్రాంతాలను ఈయన నహపాణుని నుండి హస్తగతం చేసుకొన్నాడు. ఈయన తన పూర్వీకుల పాలనలో కోల్పోయిన మధ్య దక్కను ప్రాంతాలు కూడా తిరిగి సంపాదించాడు.

గౌతమీపుత్ర శాతకర్ణి కాలములో శాతవాహన ప్రాబల్యం దక్షిణాన కంచి వరకు వ్యాపించింది. ఈయన ఆనంద గోత్రీయుల నుండి దక్షిణ మహారాష్ట్రలోని కొల్హాపూర్ ప్రాంతాలను జయించినాడని ప్రతీతి.

శాలివాహనుడు బనవాసి ప్రాంతాన్ని తన రాజ్యములో కలుపుకొని కర్ణాటకలోని కొంతభాగముపై అధికారము సాధించాడు.

ఈయన తరువాత క్రీ.శ.130 ప్రాంతములో ఈయన కుమారుడు వాశిష్ఠీపుత్ర శ్రీ పులోమావి రాజ్యం చేపట్టాడు.

గౌతమీపుత్ర శాతకర్ణి, శక చక్రవర్తియైన విక్రమాదిత్యుని ఓడించి శాలివాహన శకానికి నాంది పలికాడు. మరాఠులు, ఆంధ్రులు, కన్నడిగులు నేటికీ శాలివాహన శకాన్ని పంచాంగాలలో ఉపయోగిస్తున్నారు.

గౌతమీపుత్ర శాతకర్ణి ధరించిన బిరుదులు. త్రిసముద్రపిత్తోయవాహన (తన అశ్వములు మూడు సముద్రాలలో నీరు తాగినవాడు) శకయవనపల్లవనిదూషణ శక, యవన మరియు పల్లవుల నాశకుడు.గౌతమీపుత్రుని వ్యక్తిత్వం చాలా విశిష్టమైంది. ఈయన మూర్తి ఉన్న నాణేలనుబట్టి ఈయన ధృడకాయుడని, స్ఫురద్రూపియని తెలుస్తున్నది. పరవార విక్రముడు, శత్రుభయంకరుడు, సమరశిరసివిజితరి పుసంఘాతకుడు, ఉదార పాలకుడు, పౌరజన సుఖదు:ఖాలలో భాగస్వామి, వైదికవిద్యాతత్పరుడు, ఆగమనిలయుడు, వర్ణసాంకర్యాన్ని ఆపినవాడు, విద్వద్బ్రాహ్మణ కుటుంబాలను పోషించినవాడు, పరమధార్మికుడు, ధర్మార్థకామ పురుషార్థాలపట్ల శ్రద్ధ వహించినవాడు, ఏకబ్రాహ్మణుడని కీర్తిపొందినాడని ఆయన తల్లి గౌతమీ బాలశ్రీ వేయించిన నాసిక్ ప్రశస్తి వల్ల తెలుస్తున్నది. ఇందులో ఉన్న అంశాలు కొన్ని అతిశయోక్తులుగా అనిపించవచ్చు. తల్లి బాలశ్రీ దృష్టిలో పురాణపురుషునితో సమానుడైనా బ్రాహ్మణులను పోషించాడు.గౌతమీపుత్ర శాతకర్ణి రాజకీయ కారణాల వల్ల పరమత సహిష్ణుత ప్రదర్శించి బౌద్ధులకు సైతం ధానధర్మాలు చేసాడు.

గౌతమీ పుత్రుని బిరుదులు.వినివర్తిత ఛాతుర్వర్ణ సన్కర ఆగమనిలయ త్రిసముద్రతొయపీతవాహన సర్వమన్డల వాదిత.అఖండ భారతావనిని గొప్పగా పాలించి యుగానికి ఆది ఉగాది అని గొప్పగా ప్రకటించి తన గొప్ప పాలనతో శకానికే తన పేరువచ్చే విధంగా శకపురుషునిగా గొప్ప ఖ్యాతి గడించిన మన శాలివాహనుదని కుల ఆణిముత్యం అని చెప్పుకోవడం చాలా సంతోషంగా ఉంది. శ్రీ శాలివాహన చక్రవర్తి గారి జయంతిని ఉగాది అనగా రోజున రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని గ్రామాల్లో, అన్ని మండల కేంద్రాల్లో, అన్ని జిల్లా కేంద్రాల్లో, నియోజకవర్గ కేంద్రాల్లో పెద్ద ఎత్తున జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి కుమ్మర్ల ఐక్యతను చాటి చెపుదాం జై శాలివాహన, జై కుమ్మర,అని కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి సంఘము తరపున ప్రపంచానికి చాటి చెబుదాం అని వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నా రవి కుమార్ తెలియజేశారు. చేయి చేయి కలుపుదాం మన శాలివాహన చక్రవర్తి చరిత్ర ప్రపంచాన చాటుదాం.